News Daily

ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com

Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్

తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :89 | ఖమ్మం | గురువారం, మే 14, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad




News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :89 | ఖమ్మం | గురువారం, మే 14, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

### విచారణకు హాజరయ్యేందుకు
## మరో తేదీ ఇవ్వండి

- పోలీసులకు బండి భగీరథ్ మెయిల్
- పోలీసుల విచారణకు హాజరుకాని బండి భగీరథ్
- పేట్‌బషీరాబాద్ పీఎస్‌లో ఇవాళ 2 గంటలకు విచారణకు రావాలని మంగళవారం నోటీసులిచ్చిన పోలీసులు
- భగీరథ్‌ను అరెస్టు చేయాలని రాష్ట్రంలో పలుచోట్ల నిరసనలు




హైదరాబాద్

పోక్సో కేసులో పోలీసుల విచారణకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ గైర్హాజరయ్యారు. కేసు విచారణ కోసం ఇవాళ (బుధవారం) మధ్యాహ్నం 2 గంటలకు పేట్ బషీరాబాద్ పోలీసు స్టేషన్‌లో హాజరు కావాలని ఆయనకు పోలీసులు మంగళవారం నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. బండి భగీరథ్ హాజరు కాకుండా ఎల్లుండి విచారణకు హాజరవుతానని పేట్‌బషీరాబాద్ పోలీసులకు - మిగతా 7లో




### నీట్ యూజీ పేపర్ లీక్ కేసులో అరెస్టుల పరంపర

- దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సీబీఐ సోదాలు
- పేపర్ లీక్ కేసులో ఐదుగురు నిందితులను అరెస్టు చేసిన సీబీఐ
- ఏబీవీపీ, కాంగ్రెస్ శ్రేణుల ఆందోళన

# తెలంగాణలో ఎన్డీయే కూటమి

- ఒక ప్రధాన పార్టీగా అధికారంలో కాంగ్రెస్ ఉంది, ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ ఉంది
- మూడో పక్షంగా వెనకన బీజేపీ కనిపిస్తోంది
- బీజేపీకి పశ్చిమబెంగాల్ తర్వాత తెలంగాణ మీద ఒక్కసారిగా ఆశలు అధికమవుతున్నాయి.
- వచ్చే ఎన్నికలలో తెలంగాణలో కూడా ఎన్డీఏ కూటమి ఏర్పాటు చేసి అధికారంలోకి రావాలన్నదే బీజేపీ పెద్దల లక్ష్యం
- కొద్ది నెలల్లో జరగబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఎన్డీయే కూటమి పోటీ పడాలని చూస్తోంది



హైదరాబాద్

తెలంగాణలో ఎన్డీఏ కూటమి ఏర్పాటు కానుందా అంటే అవును అని జవాబు వస్తోంది. ఇప్పటివరకు చూస్తే అక్కడ మూడు ప్రధాన పార్టీలు రాజకీయం చేస్తూ వస్తున్నాయి. ఒక ప్రధాన పార్టీగా అధికారంలో కాంగ్రెస్ ఉంది, ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ ఉంది. అయితే మూడో పక్షంగా వెనకన బీజేపీ కనిపిస్తోంది. బీజేపీకి పశ్చిమబెంగాల్ తర్వాత తెలంగాణ మీద ఒక్కసారిగా ఆశలు అధికమవుతున్నాయి. దాంతో 2028 లో జరిగే ఈ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కమలం జెండాను ఎగరవేయాలని బిజెపి కృత నిశ్చయంతో ఉంది. ఈ నేపథ్యంలోనే పశ్చిమబెంగాల్ లో కొత్త ప్రభుత్వాన్ని బీజేపీ స్థాపించిన తర్వాత నేరుగా ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణలో ల్యాండ్ అయ్యారు. ఆయన తెలంగాణాకు వస్తూనే తన వ్యూహాలను అమలులో తెచ్చినట్లుగా చెబుతున్నారు. బీజేపీకి ఆంధ్రాలో ఎన్డీఏ మిత్రులుగా ఉన్న తెలుగుదేశం అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లని వారి ఇళ్లలోనే మోడీ వచ్చి కలిశారు. వాళ్లతో చాలా సేపు చర్చలు జరిపారు. అయితే ఈ చర్చలలో - మిగతా 7లో

## రైతులకు గుడ్ న్యూస్


- వరి కనీస మద్దతు ధర పెంపు
- క్వింటా వరికి కనీస మద్దతు ధర రూ.72 పెంచి రూ.2,441కి పెంపు
- క్వింటా జొన్న మద్దతు ధర రూ.4,023కు పెంచిన కేంద్రం





## హిందూయిజం ఒక జీవన విధానం

- విశ్వాసాన్ని నిరూపించుకోవడానికి గుడికి వెళ్లడం తప్పనిసరేం కాదు
- సుప్రీంకోర్టు
- హిందూయిజంపై విశ్వాసాన్ని నిరూపించుకోవడానికి ఇంట్లో ఒక దీపాన్ని వెలిగించుకున్నా సరిపోతుందని వ్యాఖ్య



### పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా రంగసామి ప్రమాణం

- ఐదోసారి సీఎంగా బాధ్యతలు
- పుదుచ్చేరి సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన రంగసామి
- రంగసామి ప్రమాణస్వీకారంలో పాల్గొన్న బీజేపీ చీఫ్ నితీన్ నబిన్

### మధ్యవర్తినంటే
# కుదరదు

- సేవాలోపం జరిగినందుకు రీఫండ్ చెల్లించండి
- ఎయిర్ ట్రావెల్ సంస్థపై వినియోగదారుల కమిషన్‌లో కేసు
- వినియోగదారునికి రీఫండ్ చెల్లించడంలో నిర్లక్ష్యం
- బాధితురాలికి రూ. రూ.1,02,616 రీఫండ్, రూ.25 వేల పరిహారం చెల్లించాలని కమిషన్ ఆదేశం



హైదరాబాద్

ట్రావెల్ సంస్థలు మధ్యవర్తులమని చెప్పి తప్పించుకోవడం కుదరదని, ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడంలో పూర్తి బాధ్యత వారిపై ఉంటుందని హైదరాబాద్ జిల్లా వినియోగదారుల కమిషన్-3 స్పష్టం చేసింది. రీఫండ్ పాలసీ, వాలిడిటీ, ప్రయాణికుల హక్కులకు సంబంధించిన సమాచారాన్ని సకాలంలో తెలియజేయాల్సినటువంటి బాధ్యత వారిపైనా ఉంటుందని పేర్కొంటూ బేగంపేటలోని ఎయిర్ ట్రావెల్ ఎంటర్ ప్రైజెస్ ఇండియా లిమిటెడ్‌కు జరిమానా విధించింది. సదరు వినియోగదారుడికి రూ.1, 02,616 రీఫండ్ చేయడంతో పాటు రూ.25 వేల పరిహారం, రూ.10 వేల కేసు ఖర్చులు 45 రోజుల్లో చెల్లించాలని వినియోగదారుల కమిషన్ ఆదేశించింది. హైదరాబాద్ నగరంలోని దోమలగూడకు చెందిన సీహెచ్ అంబికాదేవి 2020 మార్చి 19వ తేదీన హైదరాబాద్ - మిగతా 7లో




### రోడ్లపైకి వచ్చి జెన్-జీ నిరసనలు చేపట్టాలి

- నీట్ రద్దు వేళ కేజ్రీవాల్ పిలుపు
- మన జెన్-జీ మంత్రులను జైలుకు పంపలేరా
- నీట్-యూజీ పేపర్ లీకేజీపై నిరసనలు తెలపడానికి జెన్-జీ రోడ్లపైకి రావాలి
- కేజ్రీవాల్ కీలక వ్యాఖ్యలు

### వార్షికాదాయం రూ.10 లక్షలు దాటితే
## నో గ్యాస్ సబ్సిడీ!



- ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ నుంచి వినియోగదారులకు మెసేజ్
- మే 1 నుంచి కమర్షియల్ గ్యాస్ ధర రూ.993
- గతంలో 'గివ్ ఇట్ అప్' పేరుతో స్వచ్ఛందంగా గ్యాస్ సబ్సిడీని వదులుకున్న పలువురు

హైదరాబాద్

వార్షికాదాయం రూ.10 లక్షలు కన్న ఎక్కువ ఉన్నవారు గ్యాస్ సబ్సిడీకి అర్హులు కాదు. గ్యాస్ సబ్సిడీ పొందుతున్న గృహ వినియోగదారులకు ఆయిల్ మార్కెటింగ్ - మిగతా 7లో

### బినామీలపై
# ఐటీ నజర్

- ఐటీ కట్టకున్నా మద్యం దుకాణాలు ఎలా నిర్వహిస్తున్నారు?
- మద్యం దుకాణాల లైసెన్సుదారుల ఆర్థిక స్థితిగతులపై ఐటీశాఖ నజర్
- పన్ను చెల్లించని వారు మద్యం దుకాణాల లైసెన్సులు పొందడంపై ఆరా
- మద్యం దుకాణాల పేరుతో ఇటీవల బినామీల బాగోతం బట్టబయలు



హైదరాబాద్

రాష్ట్రంలో మద్యం దుకాణాలు దక్కించుకున్న లైసెన్సుదారుల ఆర్థిక స్థితిగతులపై ఆదాయపు పన్నుశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. పన్ను చెల్లింపునకు నోచుకోని వారు కోట్లు వెచ్చించి మద్యం దుకాణాల లైసెన్సులు పొందడంపై ఆరా తీస్తోంది. ఐటీ అధికారుల పరిశీలనలో మద్యం వ్యాపారం పేరుతో బినామీల బాగోతం ఇటీవల వెలుగులోకి వచ్చింది. దీంతో రాష్ట్రంలోని 2,620 మంది లైసెన్స్ దారుల ఆర్థిక పరిస్థితిపై నజర్‌పెట్టింది. రాష్ట్రంలో 2025-2027కి సంబంధించి 2వేల 620 మద్యం దుకాణాలు ఏర్పాటయ్యాయి. ఇందులో గౌడ సామాజిక వర్గానికి 393, ఎస్సీలకు 262, ఎస్టీలకు - మిగతా 7లో

## బలపరీక్షలో నెగ్గిన విజయ్

- టీవీకే సర్కార్‌కు అనుకూలంగా 144 ఓట్లు- డీఎంకే వాకౌట్
- విజయ్ ప్రభుత్వానికి 144 మంది శాసనసభ్యుల మద్దతు
- విజయ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటేసిన 22 మంది సభ్యులు
- బలపరీక్ష సమయంలో వాకౌట్ చేసిన డీఎంకే
- మద్దతు ఇచ్చిన కాంగ్రెస్, వీసీకే, సీపీఐ



## జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్




**ఆదిలాబాద్ జిల్లా సీకే న్యూస్ ప్రతినిధి:**సోనాల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మార్కుఫెడ్ వారి ఆధ్వర్యంలో పీఏసీఎస్ బోథ్ ద్వారా ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని బుధవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జొన్న రైతుకు ఎమ్మెల్యే సన్మానించారు. కొనుగోలు కేంద్రాలకు సంచులు అందించాలన్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం సంచులు అందించకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## జిల్లా ఎస్పీ ఆఫీస్ కు ద్విచక్ర వాహనదారులకు నో హెల్మెట్ ..నో ఎంట్రీ...



**సి కె న్యూస్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి బోయ కిష్టన్న.**
జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ ఎస్పీ కార్యాలయాలకు వచ్చే ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి రావాలని పోలీసులు స్పష్టం చేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చే వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించి రావాలని లేని పక్షంలో కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలకు నో ఎంట్రీ అని తెలిపారు.

## పలు వివాహ వేడుకలకు హాజరైన గద్వాల ఎమ్మెల్యే..



**సి కె న్యూస్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి బోయ కిష్టన్న.** ఈరోజు గద్వాల నియోజకవర్గంలోని మల్దకల్ మండలం పరిధిలోని వివిధ గ్రామాలలో జరిగిన వివాహ వేడుకలలో గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించిన జరిగినది.ఎమ్మెల్యే వెంట రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు మాజీ ఎంపీపీలు రాజారెడ్డి, విజయ్, మజీ వైస్ ఎంపీపీ వీరన్న, సీనియర్ నాయకులు సత్య రెడ్డి సురేందర్ రెడ్డి నాయకులు చక్రధర్ రెడ్డి మైలగడ్డ చంద్రశేఖర్, నారాయణ, శ్రీనివాస్ రెడ్డి, రామాంజనేయులు, వెంకటన్న, పరశు రాముడు, తిమ్మప్ప, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశాలకు హాజరైన మాజీ జడ్పీటీసీ

- బాసు శ్యామల హనుమంతు..



**సి కె న్యూస్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి బోయ కిష్టన్న.** నాయుడు ఈరోజు గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం మద్దెలబండ గట్టు మండలం మాచర్ల,మల్లంపల్లి,జోకని గట్టు గ్రామాల్లో జరిగిన నూతన గృహప్రవేశాలకి హాజరై,వారు ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొని, వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరంబాసు శ్యామల ని ఇంటి యజమానులు శాలువతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కిష్టప్ప,ఉప సర్పంచ్ బాసు గోపాల్,నరసింహులు,మద్దిలేటి,నారాయణ,బాసు బొజ్జయ్య నాయుడు, గొనుపాడు మాలిక్, హరి,నాగేష్, ఈరన్న,నాయుడు, ప్రహ్లాద్,తిమ్మప్ప, హరి,రాముడు,లక్ష్మణ, మల్లికార్జున్, మహేందర్, నరేష్, హరికృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు....

# ఏన్కూర్ కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు పాలాభిషేకం

- ఏన్కూర్ మండల అభివృద్ధికి సీఎం,ఎమ్మెల్యే కృషి
- ఘనంగా పలాభిషేక కార్యక్రమం నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు



**సీకే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు మే 13 2026:** ఖమ్మం జిల్లా ఏన్కూర్ మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు భారీ ఎత్తున పాల్గొని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లకు ఘనంగా పాలాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల అభివృద్ధికి వరుసగా మంజూరవుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నాయకులు తెలిపారు.

ఏన్కూర్ మండలానికి 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి మంజూరు కావడం పట్ల ప్రజలు ప్రత్యేక ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండల ప్రజలు వైద్య సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితులు ఉన్న నేపథ్యంలో ఈ ఆసుపత్రి మంజూరు ఎంతో ఉపయోగకరంగా మారనుందని అభిప్రాయపడ్డారు. అలాగే యువతకు సాంకేతిక విద్య అందించేందుకు ఐటీఐ కళాశాల మంజూరు చేయడం ద్వారా స్థానిక విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయని పేర్కొన్నారు.

ఇక రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించేందుకు సీతారామ ప్రాజెక్టు కాలువ పనులు చేపట్టడం వల్ల వేలాది ఎకరాలకు నీరు అందే అవకాశం ఉందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇతర అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గృహాలు మంజూరు చేయడం, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తెలంగాణ మోడల్ పాఠశాలను ఏర్పాటు చేయడం వంటి చర్యలు మండల అభివృద్ధికి దోహదపడతాయని నాయకులు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రత్యేక చొరవతోనే ఏన్కూర్ మండలానికి అనేక అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు మంజూరు అవుతున్నాయని తెలిపారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఎమ్మెల్యే కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని, గ్రామీణ ప్రాంతాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. పాలాభిషేక కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ స్థాయి నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ సభ్యులు, సర్పంచులు, ఉపసర్పంచులు, మాజీ ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, మహిళా నాయకులు, యువజన నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

కార్యక్రమం సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు నినాదాలతో ప్రాంతాన్ని మార్మోగించారు. సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి మిఠాయిలు పంచిపెట్టారు. మండల అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకురావాలని నాయకులను కోరుతూ ప్రజలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. రానున్న రోజుల్లో ఏన్కూర్ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని నాయకులు స్పష్టం చేశారు.

## పేద ప్రజల సొంతింటి కల ప్రజా పాలనలో సీఎంతో సాధ్యమైనది నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ఇందిరమ్మ రాజ్యం ఏర్పడింది..



**సి కె న్యూస్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి బోయ కిష్టన్న.**ఈరోజు గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం మల్లెం దొడ్డి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.

మల్దకల్ మండల పరిధిలోని మల్లెం దొడ్డి గ్రామంలో కుర్వ మహేశ్వరీ w/శీ కుర్వ గోపాల్
తెలుగు సుజాత w/శీ తెలుగు ఈశ్వర్ తెలుగు జయమ్మ w/శీ గట్టన్నా మంజూరు కావడం జరిగినది నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది
నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కానుకను అందజేశారు ఎమ్మెల్యే కి లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలు డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేయడం జరిగింది. వాటికి తోడుగా లబ్ధిదారులు మరికొంత డబ్బులను తో ఇంటిని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకోవడం జరిగినది.

గద్వాల నియోజకవర్గంలో మొదటి విడత లో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగినది. దాదాపుగా 2000 పైగా ఇండ్లు నిర్మాణం పనులు కొనసాగుతున్న. త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేయాలి. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి తో సాధ్యమైనది అని పేర్కొన్నారు.

ప్రజలు ఎవరు కూడా ఆందోళన అపోహాలు పడాల్సిన అవసరం లేదు ఇల్లు కట్టించుకుంటే డబ్బులు రావని అపోహాలు వద్దు ఇల్లు రానివారికి ఎవరు కూడా అపోహ పడవద్దండి. రెండో విడతలో త్వరలో కూడా అర్హులైన లబ్ధిదారులు కు మంజూరు ఏవిధంగా కృషి చేస్తామని తెలిపారు.

ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం శ్రీ రేవంత్ రెడ్డి కి గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కి గద్వాల నియోజకవర్గ ప్రజలందరి తరఫున ధన్యవాదాలు.ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళ గా మా సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి మాకు చాలా సంతోషంగా ఉన్నది మేము ఎల్లప్పుడూ సీఎం కి మంత్రి కి మా ఎమ్మెల్యే కి రుణపడి ఉంటామని వారికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ, మాజీ ఎంపీపీ లు రాజారెడ్డి, విజయ్, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచ్ కురువ పార్వతమ్మ నాయకులు చక్రధర్ రెడ్డి, వెంకటన్న, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫేస్ ఆధార్ అతంటికేషన్ విధానమును రద్దు పరచాలి

- మరణించిన కుటుంబానికి ప్రభుత్వం వెంటనే ఉపాధి కూలీలకు ప్రమాద బీమా సౌకర్యం...



**సి కే న్యూస్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి బోయ కిష్టన్న.** క్రింద 5,00,000 లక్షలు కల్పించాలి
తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో గట్టు మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో పనిచేస్తున్న కూలి కార్మికులను సందర్శిస్తున్న సమయంలో కూలీలు ఎదుర్కొంటున్న పలు సమస్యల గురించి టి వి వి యూ జిల్లా కోఆర్డినేటర్ జి నర్సిములకు కూలీలను ఫేస్ ఆధార్ అతంటిక్ ఫోటో క్యాప్చర్ విధానమును వెంటనే రద్దు చేయాలి అని కూలీలు తెలపడం జరుగుతుంది. ముఖ్యంగా ఈరోజు ఇందువాసి గ్రామం లో ప్రతిరోజు మాదిరిగా తోలు తిమ్మప్ప జాబ్ కార్డు నెంబర్ 10196 వర్క్ ఐడి నెం39 29 మస్టర్ నెం 3096 వర్క్ లోకేషన్ గంగంబాయి కుంట లో(యం ఐ ట్యాంకు ) మట్టి తీసి కట్టకు వేయు పనిచేసే అందరూ కూలీలు మాదిరిగానే తోలు తిమ్మప్ప ఫేస్ ఆధార్ అతంటిక్ ఫోటో క్యాప్చర్ ను ఫీల్డ్ అసిస్టెంట్ చేస్తున్న సమయంలో అందరూ చూస్తుండగా అకస్మాత్తుగా అక్కడకక్కడే కుప్పకూలి మరణించడం జరిగింది. ఫేస్ ఆధార్ అతనికి విధానమును రద్దు చేయాలి లేకపోతే కూలీలు,ఫీల్డ్ అసిస్టెంట్లు కూడా మరణిస్తారు ఎందుకంటే వందల కొద్ది కూలి కార్మికులను వర్క్ లోకేషన్ ప్రదేశంలో నెట్వర్కు వచ్చు చోటా నిలుచొని రెండు పర్యాయాలు వందల మందిని ఫేస్ ఆధార్ అతంటిక్ చేయడం వలన వారు కూడా అనారోగ్యానికి గురి కావడానికి ఆస్కారం ఉన్నది. ఎందుకంటే

46 డిగ్రీల శాతం ఉష్ణోగ్రత ఉంటుంది పని వద్ద సౌకర్యాలు నీరు నీడ ఆయా ప్రథమ చికిత్స సౌకర్యాలు ప్రభుత్వం కల్పించడం లేదు మరణించిన వారి కుటుంబానికి ప్రభుత్వము తక్షణమే ప్రమాద బీమా కింద ఐదు లక్షల రూపాయలు వారి కుటుంబానికి ఇవ్వాలి అని యూనియన్ డిమాండ్ చేస్తుంది.
ఇట్టి కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కుటుంబ సభ్యులు, ఎంపీడీవో చెన్నయ్య గ్రామపంచాయతీ కార్యదర్శి , ఎపిఓ స్వామి , టెక్నికల్ అసిస్టెంట్ అందరు హాజరు

# మొక్కజొన్నలు లోడైయున్న లారీలకు ట్రక్ షీట్ కొట్టి గోడౌన్ లోకి తరలించాలి




- తాసిల్దార్ కార్యాలయం ముందు రైతుల ధర్నా
- లారీల కొరత లేకుండా అధికారులు ప్రభుత్వం చర్యలు తీసుకోవలి
- ధర్నాలో పాల్గొన్న సీపీఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు ...

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**మొక్కజొన్న రైతుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ రైతులు చింతకాని తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా నిర్వహించారు ఈ ధర్నాలో పాల్గొన్న సిపిఎం మదిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ రైతులు నెల రోజుల నుంచి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని కాటాలు వేయక గన్ని సంచులు లేక కాటాలు వేసిన బస్తాలు లారీ లేక గోడౌన్లు మొక్కజొన్నలు తరలించక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఈ ఇబ్బందులు చాలా ప్రభుత్వం కొత్తగా రోజురోజుకు నిబంధనలు మారుస్తూ రైతులను ఇంకా ఇబ్బందులు గురి చేస్తున్నారని కొనుగోలు కేంద్రానికి రోజుకి కేవలం 200 టన్నుల మాత్రమే ఆన్లైన్ చేయాలని కొత్త నిబంధనతో రైతులు స్వతగా డబ్బులు ఇచ్చి ఒక్కొక్క లారీకి 30 నుంచి 40 వేల రూపాయల కిరాయి భరించి తెచ్చుకొని లోడ్ చేస్తే ప్రభుత్వం అధికారులు ట్రక్ షీట్ కొట్టకుండా ఆన్లైన్ పరిమితి లేదని చెప్పడం వల్ల లారీలకు ఎత్తిన తర్వాత కూడా వారం రోజులు పది రోజులు అలానే ఉండాల్సి వస్తుంది లారీలకు అదనంగా వెయిటింగ్ చార్జి ఇవ్వాల్సి వస్తుందని రైతుల ఆందోళన చెందుతున్నారని మరోపక్క వర్షాలు వస్తున్నాయి అని ఆందోళన చెందుతున్నారని లోడ్ అయిన ప్రతి లారీకి ట్రక్ సీట్లు కొట్టి వెంటనే గోడౌన్లకు తరలించి అన్లోడ్ చేయాలని అధికారులు డిమాండ్ చేశారు వెంటనే స్పందించిన అధికారులు ఎమ్మార్వో ఎస్సై మాట్లాడి రోజుకు 2000 టన్నుల పర్మిషన్ ఇచ్చే విధంగా పై అధికారులు దృష్టికి తీసుకెళ్లి రైతుల డిమాండ్ మేరకు ఆన్లైన్ నిబంధన లేకుండా రైతులు పండించిన మొత్తం బస్తాలను కొనుగోలు చేసి గోడౌన్లు తరలించాలని విజ్ఞప్తి చేశారు ఈ ధర్నాలో దొబ్బల బాబు నన్నక గోవిందరావు తదిత రైతులు పాల్గొన్నారు

# మొక్కజొన్న కొనుగోళ్లు వేగవంతం చేయాలి..

- రవాణా, గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి
- మొక్కజొన్న కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్ అంకిత్ క్షేత్రస్థాయి పరిశీలన.
- రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ అంకిత్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 13,** జిల్లాలో మొక్కజొన్న కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయం తో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలోని ఇల్లందు వ్యవసాయ కమిటీ, చల్లసముద్రం, టేకులపల్లి, బోడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించి కొనుగోలు, నిల్వ, లోడింగ్, రవాణా ప్రక్రియలపై సమీక్ష నిర్వహించారు

మొదటగా ఇల్లందు వ్యవసాయ కమిటీ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, అక్కడ నిల్వ ఉంచిన మొక్కజొన్న బ్యాగులు, కొనుగోలు వివరాలు, గోదాముల సామర్థ్యం, హమాలీల అందుబాటు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కేంద్రంలో 54 వేల మొక్కజొన్న బ్యాగులు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. వ్యవసాయ కమిటీ ప్రాంగణంలోని గోదాముల్లో సుమారు 3 వేల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఉన్నట్లు అధికారులు వివరించారు.

లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేసేందుకు గాను స్థానిక కూలీల ద్వారా అదనపు లోడింగ్ పనులు చేపడుతున్నామని అధికారులు కలెక్టర్‌కు తెలియజేయగా, రోజువారీ చెల్లింపులు వెంటనే చేపట్టి లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, నిల్వ స్థలాల కొరత నివారణకు గిరిజన భవనాలు, కళాశాలల ఫంక్షన్ హాల్స్ వంటి ప్రత్యామ్నాయ ప్రదేశాలను గుర్తించి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు.

రవాణా ప్రక్రియ వేగవంతం చేసేందుకు ట్రాక్టర్లు, డీసీఎంలను కూడా వినియోగించుకోవాలని సూచించిన కలెక్టర్, రెండు రోజుల్లో లోడింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రేపల్లెవాడలోని చల్లసముద్రం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రైతులు సరిపడా లారీలు అందుబాటులో లేకపోవడం, గన్ని బ్యాగుల కొరత కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన కలెక్టర్ జిల్లా రవాణా శాఖ అధికారులతో మాట్లాడి తగినన్ని లారీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే గన్ని బ్యాగుల కొరతపై డీఎం మార్క్ఫెడ్ అధికారులతో మాట్లాడి వెంటనే 50 వేల గన్ని బ్యాగులు సరఫరా చేయాలని సూచించారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రంలో 17 వేల మొక్కజొన్న బ్యాగులు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు.

కొమరారం కొనుగోలు కేంద్రంలోని నిల్వలను కూడా కారేపల్లి గోదాములకు తరలిస్తున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. కారేపల్లిలో 5 వేల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం అందుబాటులో ఉన్నందున అక్కడ నిల్వలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

టేకులపల్లి మండలంలో పర్యటించిన కలెక్టర్ టేకులపల్లి వ్యవసాయ కమిటీ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలోని మొక్కజొన్న నిల్వలు, రవాణా సదుపాయాలు, హమాలీల అందుబాటు, గోదాముల పరిస్థితులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కేంద్రంలో సుమారు 1,50,000 మొక్కజొన్న బ్యాగులు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు సూర్యాపేట జిల్లా కోదాడ మార్కెట్ యార్డుకు మొక్కజొన్న తరలిస్తున్నట్లు వివరించారు.

ప్రత్యామ్నాయ నిల్వల కోసం టేకులపల్లి ఉన్నత పాఠశాలలో తాత్కాలిక నిల్వలు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా పెట్రాల చిలక గ్రామంలో సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్‌కు చెందిన రెండు గోదాములు ఉండగా, వాటికి 10 వేల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఉన్నట్లు వివరించారు. వెంటనే ఆ గోదాములను వినియోగంలోకి తీసుకురావడానికి అవసరమైన అనుమతులు పొందాలని, తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

కొనుగోలు కేంద్రంలో ప్రస్తుతం 148 మంది హమాలీలు అందుబాటులో ఉన్నారని అధికారులు తెలపగా, రవాణా కోసం తగినన్ని లారీలు ఏర్పాటు చేసి నిల్వల తరలింపును వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.

అనంతరం బోడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో సుమారు 6 వేల మొక్కజొన్న బ్యాగులు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. రవాణా ప్రక్రియపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, తగినన్ని లారీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రైతులతో మాట్లాడిన కలెక్టర్, గత మూడు రోజులుగా ట్రాక్టర్లతో కొనుగోలు కేంద్రం వద్ద వేచి ఉన్నామని రైతులు తెలియజేయగా, వెంటనే స్పందించి ట్రాక్టర్లలో ఉన్న మొక్కజొన్నను కొత్తగూడెం మార్కెట్ యార్డుకు తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా తగినన్ని గన్ని బ్యాగులు సరఫరా చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు నిరంతరం కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంటూ కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, రవాణా, గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మార్కెటింగ్ అధికారి నరేందర్, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, కొనుగోలు కేంద్రాల ప్రత్యేక అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపల్లెను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తాం...

- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు...
- రూ.కోటి వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డుకు ఎమ్మెల్యే శంకుస్థాపన...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / సుజాతనగర్ ప్రతినిధి, మే 13,** కొత్తగూడెం నియోజకవర్గంలోని ప్రతి పల్లెను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు రవాణా సౌకర్యాలు మెరుగుపరుస్తున్నామని, గ్రామీణ రహదారుల నిర్మాణంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం, సర్వారం గ్రామపంచాయతీ పరిధిలోని కంకరమిల్లు నుంచి గోపతండా వరకు రూ. 1 కోటి వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు బుధవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారానే ఆర్థికాభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. తన నియోజకవర్గ పరిధిలో ప్రతి గ్రామానికి బిటి, సిసి రోడ్ల సౌకర్యం కల్పించాలన్నదే తన లక్ష్యమని, అందుకోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, శక్తివంచన లేకుండా పని చేస్తానని ఆయన స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. ఈ పనులను నిర్ణీత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తన ప్రయాణం సాగుతుందని, రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు వెచ్చించి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, సహకార సంఘం అధ్యక్షులు హనుమంతరావు, ఎంపీడీవో భారతి, తహసిల్దార్ కృష్ణ ప్రసాద్, పి ఆర్ డిఈ నాగేందర్, ఎంపీఓ శ్రీనివాస్, ఏఓ నర్మదా, ట్రాన్స్కో ఏఈ కిషన్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లెనిన్ నాగేందర్, సర్పంచులు, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన, ఆర్డిఓ, జయచంద్ర రెడ్డి

- ఎమ్మార్వో, శివప్రసాద్




**మే 13 (సీ కే న్యూస్) చేగుంట** :తూప్రాన్ ఆర్డీవో చేగుంట మండలంలోని రెడ్డిపల్లి (డిసిఎంఎస్) ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ సెంటర్ (పీపీసీ) ను సందర్శించి జరుగుతున్న వరి కొనుగోలు ప్రక్రియను సమీక్షించారు.

తన పరిశీలనలో, వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడానికి మరియు కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో తరలించడానికి అదనపు లారీల అవసరం ఉందని ఆర్డీవో గుర్తించారు. లోడింగ్ మరియు అన్‌లోడింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేలా లారీల అందుబాటును పెంచేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అదనంగా, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ (ఏంవిఐ) మరియు పోలీస్ శాఖలతో సమన్వయం చేసుకుని ప్రైవేట్ వాహనాలను నియంత్రించి, ఆ లారీలను
పిపిసి కేంద్రాలకు మళ్లించాలని అధికారులకు సూచించారు. దీని ద్వారా ప్యాడీ రవాణాకు లారీల లభ్యత మెరుగుపడి రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని వారు ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డిఓ జయచంద్ర రెడ్డి, ఎమ్మార్వో శివప్రసాద్, ఆర్ఐ భరత్ రెడ్డి, వివోలు పాల్గొన్నారు,

## ఆర్థిక సహాయం అందజేసిన వలిగొండ మండలం మాజీ వైస్ ఎంపీపీ ఉమా బాల నరసింహ.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 13.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలో ఉన్న సంఘం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలెం రమేష్ గ తల్లి స్వర్గస్తులైనారు వారికి మాజీ వైస్ ఎంపీపీ ఉమా బాల నరసింహ 5000 రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది డైరెక్టర్ ఉండాడి సత్యనారాయణ జక్కల శ్రీశైలం మూల ఆనంద్ కందుల తానేష్ వరికుప్పలా నరసింహ పబ్బత్ మల్లేష్ పబ్బతి నరసింహ బోడిగే లింగస్వామి వార్డ్ మెంబర్స్ గంగపురం వెంకటేష్ జక్కల వెంకటేష్ మరికొందరు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పనిచేస్తున్న కూలీలకు ఓ ఆర్ యస్ ప్యాకెట్లు పంపిణీ చేసిన..








**సి.కే న్యూస్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి బోయ కిష్టన్న.** నేతివానిపల్లి గ్రామ పంచాయతీ సెక్రెటరీ నరేష్ సార్ ఎండ దెబ్బ తగలకుండా జాగ్రత్తలు ఉపాధి హామీ కూలీలకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ నరేష్ పాటించాలని సూచించడం జరిగింది

## నూతన దంపతులను ఆశీర్వదించిన తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలంలోని పాతర్లపాడు గ్రామంలోని గరికపాటి ప్రసాద్- సుజాత దంపతులు కుమార్తె శ్రావణి కళ్యాణి-వీరబాబు వివాహం అంగరంవైభవంగా పాతర్లపాడు పాతూరు ఆర్ సి యం చర్చి లోని నాగులవంచ విచారణ రాఫెల్ ఫాదర్ గారు పరిశుద్ధ వివాహం ఘనంగా జరిపించారు. ఈ వివాహానికి గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు "నూతన దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సకల శుభాలతో తులతూగాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.

## ఆధ్యాత్మిక శోభితం.. ప్రతిష్ఠాపన మహోత్సవం

- ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- ఆలయ అభివృద్ధికి రూ. 50 వేల విరాళం
- రామన్నపేటలో అట్టహాసంగా విగ్రహ ప్రతిష్ఠాపన



**సి కే న్యూస్ ప్రతినిధి ఖమ్మం** : భక్తి మార్గం ద్వారానే మానసిక ప్రశాంతత సిద్ధిస్తుందని, ధార్మిక కార్యక్రమాలతో లోక కల్యాణం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం కార్పొరేషన్ 60వ డివిజన్ పరిధిలోని రామన్నపేటలో బుధవారం అత్యంత వైభవంగా జరిగిన శ్రీ పెద్దమ్మ తల్లి, పోతురాజు, సింహ వాహన, ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారంగా రూ. 50,000 విరాళాన్ని అందజేసి మంత్రి తన ఉదారతను చాటుకున్నారు.

**- మంత్రికి ఘన స్వాగతం...**

ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి పొంగులేటికి అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని, గ్రామాల్లో సుఖశాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

**- శాస్త్రోక్తంగా ప్రతిష్ఠా పర్వం...**

మూడు రోజుల పాటు సాగిన ఈ ఉత్సవాలు బుధవారం నాటి ప్రధాన ఘట్టంతో ముగిశాయి. ఉదయం 9:24 గంటలకు సుముహూర్తాన వేద మంత్రోచ్చారణల మధ్య యంత్రస్థాపన, బింబస్థాపన నిర్వహించారు. పంచముఖి నాగేంద్రుడు, జంటనాగుల ప్రతిష్ఠాపన , నేత్రోన్మీలన, ప్రాణప్రతిష్ఠాపన వంటి కార్యక్రమాలను అర్చక బృందం శాస్త్రోక్తంగా పూర్తి చేశారు.

**- ముగిసిన ఉత్సవాలు...**

మంత్రి పర్యటనతో రామన్నపేటలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ప్రతిష్ఠా కార్యక్రమాల అనంతరం పూర్ణాహుతి నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులు వేలాదిగా పాల్గొన్నారు. ఈ వేడుకలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, రామన్నపేట పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హెచ్ సి ఏ టుడే లీక్ ఖమ్మం జిల్లా టీం కి ఎంపికైన చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ క్రీడాకారులు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 13,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన భద్రాచలం చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీకి చెందిన యువ క్రికెటర్లు హెచ్‌సిఏ టుడే లీగ్ జట్టుకు ఎంపిక కావడం ఖమ్మం జిల్లాకు గర్వకారణమైంది. అకాడమీకి చెందిన రత్నా ఆరియన్, ప్రసన్న కుమార్, హర్ష వర్ధన్ నాయుడు మరియు సుహాస్ తమ ప్రతిభతో హెచ్‌సిఏ టుడే లీగ్ క్రికెట్ టీమ్‌లో చోటు దక్కించుకున్నారు.

ఈ సందర్భంగా చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ కోచులు చరణ్ తేజ, రవితేజ మాట్లాడుతూ, క్రీడాకారులు క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో ఈ స్థాయికి చేరుకున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీసి ఉన్నత స్థాయికి తీసుకెళ్లడం చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ నలుగురు క్రీడాకారులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి జిల్లా, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడాకారుల ఎంపిక పై ఖమ్మం జిల్లా క్రీడాభిమానులు, తల్లిదండ్రులు మరియు అకాడమీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.



## అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు చోద్యం చూస్తున్న అధికారులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 13,**చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామ పంచాయతీ పరిధిలో నేషనల్ హైవే రోడ్డుకు ఆనుకొని అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు ఊపు అందుకున్నయి అక్రమ నిర్మాణాలను ఆపాల్సిన అధికారులు ఇవేమీ మాకు తెలవదు అన్నట్టుగా వ్యవహరిస్తున్న అధికారుల తీరు ఆశ్చర్యం కలిగిస్తుంది. రోడ్లమీదనే ఇసుక పోసి పనులు నిర్వహిస్తున్న చోద్యం చూస్తున్న అధికారులు ప్రమాదాలు జరిగితే బాధ్యులు ఎవరు అని నిలదీస్తున్న ప్రజలు. షాపింగ్ కాంప్లెక్స్ లాకు అనుమతులు లేకుండా దర్జాగా నిర్మాణాలు చేపడుతున్నారు. పార్కింగ్ కు స్థలం లేకుండా నిర్మాణాలు చేపడితే కట్టే షాపింగ్ లకు వాహనాల తో కొనుగోలుదారులు వచ్చినప్పుడు పార్కింగ్ స్థలం లేక అనేక ఇబ్బందులు పడుతున్న సంఘటనలు తరచూ చూస్తూనే ఉన్నాం. అసలు అనుమతులు లేని నిర్మాణాలను ఆపాలని ఏ ఒక్క అధికారి కూడా అనిపించకపోవడం దురదృష్టకరం. పార్కింగ్ స్థలాలు లేక రోడ్లమీదనే ద్విచక్ర వాహనాలు కార్లు పెట్టుకుంటే వాటి వెనకాలే ట్రాఫిక్ వారు వచ్చి ఫోటో తీసి ఫైన్ వేయడం జరుగుతుంది. ఏదో కొందామని వచ్చి వెళ్లిన వారికి మెసేజ్ రూపంలో రాంగ్ పార్కింగ్ చలానా వస్తుంది. అక్రమ నిర్మాణాలు చేస్తుంటే అధికారులు మాత్రం పట్టించుకోరు చలానాలు మాత్రం కొడతారు. షాపింగ్ ల ముందు పార్కింగ్ స్థలాలు లేక రోడ్లమీదనే పార్కింగ్లో చేసే పరిస్థితి కనిపిస్తుంది. అలా పార్కింగ్ చేసిన వాహనాలకు చలానాలేస్తారు ఏదేమైనా నష్టపోయేది వాహనదారులు మాత్రమే. పార్కింగ్ స్థలం లేని వాటికి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకుండా అడ్డుపడాల్సిన అధికారులు మౌనంగా వ్యవహరిస్తుండడం తో వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇలా రోడ్లను ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిని అదుపు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అధికారులు ఏం చేస్తారు వేచి చూడాలి.

## దళిత రత్న అవార్డు అందుకున్న రత్నకుమారి


- అవార్డు అందించిన దాసరి కేశవులు
- కరోనా మహమ్మారి సమయంలో పేదలకు అందించిన సేవలే..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 13,**ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి సమయంలో తనకు ఏమైనా పరవాలేదు అనుకోని వేలాదిమంది ప్రజలకు తన వంతు కర్తవ్యంగా భావించి సేవలు అందించిన కరిశ రత్నకుమారి కి దళిత రత్న అవార్డు ప్రధానం చేయడం జరిగింది. మంగళవారం అంబేద్కర్ సంఘాల జాతీయ లీగల్ అడ్వైజర్ దాసరి చెన్నకేశవులు చేతుల మీదుగా ఆమె అవార్డును అందుకున్నారు. సేవే లక్ష్యం అనుకొని ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి తన వంతు కర్తవ్యం గా సేవలందిస్తూ సమాజానికి చేయూతనిస్తూ సామాజిక చైతన్యం కోసం, సమ సమాజ స్థాపన కోసం అహర్నిశలు కృషి చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచిన రత్నకుమారి . డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా సమాజసేవ లక్ష్యంగా పనిచేసిన కొంతమందిని దళిత రత్న అవార్డును ఎంపిక చేయడం జరిగింది. ఈ క్రమంలోనే సిపిఐ పార్టీకి అనుబంధంగా ఉన్న యన్, యవ్,ఐ,డబ్ల్యూ మహిళా సమాఖ్య నాయకురాలు గా పనిచేస్తూ ఎంతోమంది బడుగు బలహీన వర్గాల ప్రజలకు స్వచ్ఛందంగా సేవలు అందించిన రత్నకుమారికీ దళిత రత్న అవార్డు పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.
ఈ సందర్భంగా రత్నకుమారి మాట్లాడుతూ దళిత రత్న అవార్డుకు తనను ఎంపిక చేయడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని పేర్కొంటూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మాల మహానాడు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాల్వంచ బొల్లోరు గూడెంలో హృదయ విదారక ఘటన





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,మే 13,**పాల్వంచ బొల్లోరు గూడెంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. పసికందు మృతదేహాన్ని వీధి కుక్కలు తల భాగం పీక్కుతింటున్న దృశ్యాలను గమనించిన స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.
స్థానికులు వెంటనే కుక్కలను తరిమివేయగా అవి అక్కడి నుంచి పరారైనట్లు సమాచారం. ఘటనను చూసిన ప్రజలు షాక్కు గురై వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలిస్తూ దర్యాప్తు ప్రారంభించారు. పసికందు వివరాలు, ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం ఇంకా తెలియాల్సి ఉంది. స్థానికులు, పోలీసు సిబ్బంది ఘటన స్థలంలో ఉన్నారు.

# బక్రీద్ పండుగ నేపథ్యంలో పశువుల అక్రమ రవాణాను నివారించడం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర డిజిపి సి.వి. ఆనంద్



- వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 13,**రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక దృష్టి సారించిన తెలంగాణ రాష్ట్ర డిజిపి సి.వి.ఆనంద్ ఐపిఎస్ బుధవారం జిల్లా స్థాయి పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో అన్ని జిల్లాల ఎస్పీలు,పోలీస్ కమిషనర్లు, అదనపు డీసీపీలు,ఏసీపీ/డిఎస్పీ లు మరియు సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా డిజిపి గారు మాట్లాడుతూ బక్రీద్ పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణం లో, పరస్పర సహకారంతో జరుపుకునేలా పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ప్రార్థనా స్థలాలు, ఈద్గాలు, మసీదులు, ప్రధాన రహదారులు,మార్కెట్ ప్రాంతాలు, జనసంచారం అధికంగా ఉండే ప్రదేశాలలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.
పండుగ రోజున ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించి,వాహన రాకపోకలను సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ముఖ్యంగా ఈద్గాల వద్ద పార్కింగ్ ఏర్పాట్లు ,ట్రాఫిక్ మళ్లింపులు,అత్యవసర సేవలకు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.
సామాజిక మాధ్యమాల ద్వారా ఎలాంటి అసత్య ప్రచారాలు,రెచ్చగొట్టే పోస్టులు లేదా వదంతులు వ్యాప్తి చెందకుండా సైబర్ మానిటరింగ్ను మరింత బలోపేతం చేయాలని డిజిపి గారు సూశించారు. ఎలాంటి అనుమానాస్పద సమాచారం వచ్చినా వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.
అంతేకాకుండా మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులతో ముందస్తుగా సమావేశాలు నిర్వహించి సామరస్య వాతావరణంలో పండుగను జరుపుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సున్నిత ప్రాంతాలలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి,సీసీ కెమెరాల పర్యవేక్షణతో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని పేర్కొన్నారు.ఇప్పటికే ఏర్పాటు చేసిన చెక్పోస్టులలో 24/7 సిబ్బంది విధులు నిర్వహించాలని,పోలీస్ సిబ్బంది, మునిసిపల్ అధికారులు,రెవెన్యూ అధికారులతో సమన్వయం పాటిస్తూ విధులు నిర్వహించాలని తెలిపారు.
పండుగ విధుల్లో పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని,ఎక్కడైనా చిన్న ఘటన జరిగినా వెంటనే స్పందించి పరిస్థితిని అదుపులోకి తీసుకురావాలని డిజిపి సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా బక్రీద్ పండుగను శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని తెలిపారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్లో ఎస్పీ తో పాటు కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,భద్రాచలం డిఎస్పీ అరుణ్ కుమార్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,పాల్వంచ సీఐ సతీష్ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు కన్నేబోయిన గోపియాదవ్ ని ఘనంగా సన్మానించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్ బాధ్యతలను అప్పగింత,చేసిన మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు.గోపి యాదవ్ కు ఘనంగా సన్మానం నిర్వహించిన మండల కాంగ్రెస్ కమిటీ.
అంబటి మాట్లాడుతూ.. 18 సంవత్సరాలుగా మండల అధ్యక్షుడిగా నా ప్రయాణం సాగిందని తెలియజేస్తూ మండలంలోని అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించానని. సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.
అనంతరం బస్వాపురం కోదండ రామస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి బాధ్యతలు స్వీకరించిన కన్నెబోయిన గోపి యాదవ్
చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా న్నెబోయిన గోపియాదవ్.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి లిమల్లు భట్టి విక్రమార్కకి మరియు వారి సతీమణి మల్లు నందిని విక్రమార్కకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ --- కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బాధ్యతను ఒక గౌరవంగా మాత్రమే కాకుండా ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం గా భావిస్తున్నామని తెలిపారు. పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలు ప్రజల్లో మరింతగా బలపడేలా కృషి చేస్తామని, ప్రతి కార్యకర్తను కలుపుకొని ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.
చింతకాని ప్రాంత అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం తమ ప్రధాన లక్ష్యమని, గ్రామస్థాయి ప్రజలతో నిత్యం మమేకమై వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు కట్టుబడి ఉంటామని అన్నారు. యువతకు ప్రోత్సాహం, పేదలకు అండ, రైతులకు తోడుగా నిలబడటం ద్వారా కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందిస్తామని పేర్కొన్నారు.
అలాగే, పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిస్తూ, ఐక్యతతో ముందుకు సాగితేనే విజయాలు సాధ్యమని చెప్పారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే దిశగా తమ పూర్తి శక్తిసామర్థ్యాలను వినియోగిస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో... జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుపల్లి భాస్కర్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొప్పుల గోవింద రావు, మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, మాజీ జెడ్పిటి సభ్యురాలు కూరపాటి తిరీష, కాంగ్రెస్ నాయకుల తిరుపతి గోవిందరావు, కన్నెబోయిన సీతారామయ్య, మరీదు రామకృష్ణ,సేవదళ్ అధ్యక్షులు పర్సగని సతీష్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొర్లపాటి అంజి, షాజహాన్,కుక్కల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నేబోయిన గోపియాదవ్ ను ఘనంగా సన్మానించిన చిన్న మండవ కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కన్నెబోయిన గోపియాదవ్.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి మరియు వారి సతీమణి మల్లు నందిని విక్రమార్కలికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల, జిల్లా నాయకులతో పాటు చిన్నమండవ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లిమరీదు రామకృష్ణ గౌడ్, సేవాదళ్ అధ్యక్షులు పర్చగాని సతీష్, వార్డ్ నెంబర్ గుండ్ల కళ్యాణిరాము నిమ్మతోట ముత్తయ్య, మోచర్ల చంద్రశేఖర్ పాల్గొన్నారు

## నీరు పేదలకు ఓవరం, ఇందిరమ్మ ఇళ్లు

- మండల్ అధ్యక్షులు వడ్ల నవీన్
- గ్రామ సర్పంచ్ తాలూకా మహేశ్వరి సాయిబాబా





**మే 13 (సీ కే న్యూస్) చేగుంట :**రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం ప్రత్యేకంగా 5 లక్షల నిధులతో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లు ఈ రోజు చేగుంట మండలం చందాయిపేట్ గ్రామంలో లిదుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అదేశాల మేరకు లబ్ధిదారు నిరుడి పుష్ప లినూతన ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశం ప్రారంభించిన మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తున్నాం.
అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందే వరకు మా కృషి కొనసాగుతుంది. ప్రజా పాలనలో పేదల సంక్షేమమే మా మొదటి ప్రాధాన్యత అని అన్నారు ఈ కార్యక్రమంలో చేగుంట మండల అధ్యక్షుడు వడ్ల నవీన్, జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్, చందాయిపేట్ సర్పంచ్ తాలూకా మహేశ్వరీ సాయిబాబా, ఉపసర్పంచ్ నాగేష్ గుప్తా, పంచాయతీ సెక్రటరీ కృష్ణ,చేగుంట ఉపసర్పంచ్ రఫీ, మార్కెట్ డైరెక్టర్ లు మహమ్మద్ ముజామిల్, అన్నం ఆంజనేయులు, గ్రామ సినియర్ నాయకులు దండు మహేష్, బాస్ రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో సర్పంచులకు అవగాహన కార్యక్రమం..



**సి.కె న్యూస్, చింతకాని ప్రతినిధి :**ప్రజా -పాలన ప్రగతి ప్రణాళికలో 99 రోజుల భాగంగా 11/5/2026 నుండి 17/05/2026 వరకు జరిగే విద్యా వారోత్సవాలలో భాగంగా13/5/2026 చింతకాని మండల విద్యా శాఖ అధికారి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ లకు అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమమునకు వివిధ గ్రామపంచాయతీల సర్పంచులు హాజరైనారు గ్రామంలోని పాఠశాలల పట్ల గ్రామ సర్పంచులు గా వారి కర్తవ్యాలను విధులను వివరించి పాఠశాల ప్రధానోపాధ్యాయులకు తమ వంతుగా తగు సహాయ సహకారాలు అందించి, రాబోయే నూతన విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులు ఎక్కువగా వచ్చేలా ప్రోత్సహించాలని , పాఠశాలల అభివృద్ధి లో భాగం కావాలని కోరడం జరిగింది, వివిధ గ్రామాల నుండి విచ్చేసిన సర్పంచులు వారు ఆయా గ్రామాలలో పాఠశాలకు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు మరియు సహాయ కార్యక్రమాలను చేపట్టబోయే పనులను గురించి వివరిస్తూ పాఠశాలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి పాఠశాల అభివృద్ధికి తోడ్పడతామని ఈ సమావేశం లో తెలియజేయడం జరిగింది ఈ సమావేశం లో హై స్కూల్ ప్రధానఉపాధ్యాయులు పాల్గొన్నారు

## కన్నుల పండువగా శ్రీ కంఠ మహేశ్వరస్వామి కల్యాణం

- బోనాలు సమర్పిస్తున్న మహిళలు.



సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 13. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఉన్న మాదాపురం గ్రామంలో శ్రీ కంఠమహేశ్వరస్వామి కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు.బుధవారం మండల పరిధిలోని మాందాపురం గ్రామంలో శ్రీ కంఠమహేశ్వరస్వామి సురమాంబదేవి,శ్రీ వనంఎల్లమ్మ తల్లి, వనం మైసమ్మతల్లి దేవతల ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో మహిళలు డబ్బు చప్పుల్ల శివసత్తుల పూనకాలతో శ్రీ కంఠమహేశ్వరస్వామి ఆలయం వద్ద పెద్ద ఎత్తున బోనాలతో వెళ్లి నైవేద్యం సమర్పించారు.ఉదయం నుంచే స్వామి వారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.గౌడ కులస్థులు మోకు ముస్తాదులకు పూజలు నిర్వహించారు.స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు మాందాపురంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో రావడంతో గ్రామంలో సందడి నెలకొంది..ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దంతూరి యాదమ్మ అంజనేయులు గౌడ్.మండల నాయకులు గ్రామ నాయకులు గౌడ సంఘం సభ్యులు కుల బాంధవులు భక్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి...



సి కె న్యూస్ జోగులాంబ గద్వాల ప్రతినిధి బోయ కిష్టన్న.
దివ్యాంగులకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఉపకరణాల వినియోగంపై అవగాహన అవసరం.జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్
దివ్యాంగులకు విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించడమే కాక వారి సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా సమగ్ర శిక్ష, అల్మికో సంస్థ ఆధ్వర్యంలో బుధవారం గద్వాల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ శిబిరంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. దివ్యాంగులు వారి పనులు వాళ్ళు చేసుకునేందుకు వీలుగా ఉపకరణాలు దోహదపడతాయన్నారు. తల్లిదండ్రులు ప్రత్యేక అవసరాలు గల తమ పిల్లలకు సహకరించి, బాగా చదివిస్తే దివ్యాంగుల కోటాలో త్వరగా ఉద్యోగాలు వస్తాయని పేర్కొన్నారు. దివ్యాంగులకు ఇచ్చిన ఉపకరణాల వినియోగంపై సంబంధిత అధికారులు అవగాహన కలిగించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులతో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలువురు చిన్నారులకు కలెక్టర్ చేతుల మీదుగా ఉపకరణాలను పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో డిఇఓ విజయలక్ష్మి, ఇన్చార్జి డివైఎస్ఓ రామలింగేశ్వర్ గౌడ్, సెక్టోరియల్ అధికారి కర్రెప్ప, ఆల్మికో సంస్థ ప్రతినిధులు సోనీ కుమారి, శోభిత్ ద్వివేది, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి...



సి కె న్యూస్ జోగులాంబ గద్వాల ప్రతినిధి బోయ కిష్టన్న.దివ్యాంగులకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఉపకరణాల వినియోగంపై అవగాహన అవసరం.
జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్
దివ్యాంగులకు విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించడమే కాక వారి సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా సమగ్ర శిక్ష, అల్మికో సంస్థ ఆధ్వర్యంలో బుధవారం గద్వాల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ శిబిరంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. దివ్యాంగులు వారి పనులు వాళ్ళు చేసుకునేందుకు వీలుగా ఉపకరణాలు దోహదపడతాయన్నారు. తల్లిదండ్రులు ప్రత్యేక అవసరాలు గల తమ పిల్లలకు సహకరించి, బాగా చదివిస్తే దివ్యాంగుల కోటాలో త్వరగా ఉద్యోగాలు వస్తాయని పేర్కొన్నారు. దివ్యాంగులకు ఇచ్చిన ఉపకరణాల వినియోగంపై సంబంధిత అధికారులు అవగాహన కలిగించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులతో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలువురు చిన్నారులకు కలెక్టర్ చేతుల మీదుగా ఉపకరణాలను పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో డిఇఓ విజయలక్ష్మి, ఇన్చార్జి డివైఎస్ఓ రామలింగేశ్వర్ గౌడ్, సెక్టోరియల్ అధికారి కర్రెప్ప, ఆల్మికో సంస్థ ప్రతినిధులు సోనీ కుమారి, శోభిత్ ద్వివేది, తదితరులు పాల్గొన్నారు.

# ‘డబుల్ ఇంజిన్’ అంటే పేపర్ల లీకేజీయేనా?

- కేంద్రం అసమర్థతకు ‘నీట్’ కుంభకోణమే నిదర్శనం
- కూసుమంచి మండలం జీళ్లచెరువు క్లస్టర్ ప్రజా దర్బార్‌లో మంత్రి పొంగులేటి గర్జన



సికె న్యూస్ ప్రతినిధి కూసుమంచి : కేంద్రంలోని బీజేపీ సర్కార్ తన అసమర్థతతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టింది. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే అభివృద్ధి చేయడం కాదు.. పేపర్లు లీక్ చేసి నిరుద్యోగుల గొంతు కోయడమేనా? అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జీళ్లచెరువులో నిర్వహించిన ‘ప్రజా దర్బార్’ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.

**కేంద్రానిది కళ్లుండి చూడలేని తనం!**

నీట్ పరీక్షా పత్రాల లీకేజీపై మంత్రి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పరీక్షకు 42 గంటల ముందే పేపర్లు బయటకు రావడం దారుణమన్నారు. దేశవ్యాప్తంగా 23 లక్షల మంది మన రాష్ట్రంలో 70 వేల మంది విద్యార్థులు ఈ కుంభకోణం వల్ల రోడ్డున పడ్డారని అవేదన వ్యక్తం చేశారు. కేంద్రం మాత్రం ఏమీ ఎరుగనట్లు నాటకమాడుతోందని విమర్శించారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నష్టపోయిన విద్యార్థులను ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

**నాడు దొరల పాలనలోనూ...**

తెలంగాణలో గత పదేళ్ల ‘దొరల పాలన’లో జరిగిన అన్యాయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తుచేశారు. “గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రూప్-1 నుంచి గ్రూప్-4 వరకు అన్ని పేపర్లూ లీక్ అయ్యాయన్నారు. ఆనాటి ప్రభుత్వ మంత్రుల పీఏలే జిరాక్స్ సెంటర్లలో పేపర్లు అమ్మారని ఆరోపించారు. ఆనాడు ఇంటర్ ఫలితాల తారుమారు వల్ల 28 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా అదే బాటలో పయనిస్తోందని విమర్శించారు. తాము అధికారంలోకి రాగానే నియామక సంస్థలను ప్రక్షాళన చేసి, పారదర్శకంగా 70 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని చెప్పారు.

**ప్రజా దర్బార్‌లో అర్జీల వెల్లువ**

జీళ్ళచెరువు క్లస్టర్ పరిధిలోని 13 గ్రామ పంచాయతీల నుంచి తరలివచ్చిన ప్రజల నుంచి మంత్రి పొంగులేటి జిల్లా కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులతో కలిసి అర్జీలు స్వీకరించారు. ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, భూ సమస్యలపై వచ్చిన వినతులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. న్యాయమైన ప్రతి సమస్యను 100 శాతం పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

## నాణ్యమైన ధాన్యం సత్వరమే కొనుగోలు చేయాలి...



- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలి
- సజావుగా ధాన్యం కొనుగోలు జరిగేలా పటిష్ట కార్యాచరణ రూపొందించాలి
- ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేయాలి
- పాలేరు గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం / పాలేరు మే -14 :
కొనుగోలు కేంద్రానికి వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.
పాలేరు గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి లతో కలిసి కోనుగోలు ప్రక్రియ, కేంద్రాల్లో రైతులకు అందిస్తోన్న మౌళిక వసతులను కలెక్టర్ పరిశీలించి, పలు సూచనలు చేశారు. టోకెన్ విధానం అమలులో ఉందా అనే అంశాన్ని పర్యవేక్షిస్తూ, నియమ నిబంధనలు పక్కాగా పాటించాలని, టోకెన్ విధానాన్ని ఖచ్చితంగా అమలు చేస్తున్నారా, గోనె సంచులు సరిపడా అందుబాటులో ఉన్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ కట్టుదిట్టంగా నిర్వహించాలని, ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల వివరాలు, వారు తీసుకువచ్చిన వడ్ల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, వడ్ల తేమశాతం ఎప్పటి కప్పుడు రికార్డ్ చేసి కొనుగోలు చేయాలని అన్నారు. మద్దతు ధరపై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల దృష్ట్యా పంట నష్టపోకుండా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని సూచించారు.
రైతుల ధాన్యాన్ని సమయానికి తూకం వేసి సంబంధిత మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని, ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులను ఎక్కువ సేపు వేచి ఉండే పరిస్థితులు రాకుండా కాంటాలు వేగంగా పూర్తి చేయాలని తెలిపారు.
కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓపిఎంఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బుల చెల్లింపులు జరిగేలా చూడాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వచ్చే ధాన్యం అంచనా ప్రకారం అవసరమైన వెయింగ్, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్, టార్ఫాలిన్, గన్ని సంచులు మొదలైన మౌళిక వసతుల ఏర్పాటు పకడ్బందీగా ఉండాలని అన్నారు. త్రాగు నీరు, వేసవి కాలం దృష్టా ఓఆర్ఎస్ ప్యాకెట్ లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.
ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా పటిష్ట రవాణా వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.
ఈ పర్యటనలో వెంట జిల్లా పౌర సరఫరాల సంస్థ ఇచ్చార్జ్ మేనేజర్ సునీల్ రెడ్డి, డిఆర్డీవో శ్రీరాం, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, కూసుమంచి తహసీల్దారు సైదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సుడాచైర్మన్ దుర్గా ప్రసాద్ ని కలిసిన మండల నాయకులు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు.. ఇటీవల సుడా చైర్మన్ గా నియమితులైన సందర్భంగా..పువ్వాళ దుర్గాప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ కార్యదర్శి కొప్పుల గోవిందరావు, చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, చింతకాని మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కూరపాటి తిరీష,తదితరులు

## ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా

- జిల్లా పరిషత్ హైస్కూల్ చిన్న మండవ.

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. నేడు (ది 14 05.3026)మన ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం (ృవీ )ఉదయం 9 గంటలకు ఉన్నది.దీనిలో చర్చించే అంశాలు
1) ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట గురించి
2) బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి బడిలో చేర్పించడం
3) ప్రైవేట్ స్కూల్ కు వెళుతున్న విద్యార్థులను గుర్తించి మన పాఠశాలలో చేర్పించడం .
4) పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడం
5) పదవ తరగతి విద్యార్థులకు ౧.జ,ాఖణ్డజూచీణఖజు అందజేయబడును విద్యార్థులు తమ తల్లిదండ్రులను తప్పనిసరిగా తీసుకొని రాగలరు
6) పదవ తరగతిలో అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులను అభినందించడం కూడా జరుగుతుంది ఇంకా పాఠశాల అభివృద్ధికి సంబంధించిన ఇతర విషయాలను చర్చించడంజరుగుతుంది
కాబట్టి విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామ పెద్దలు విద్యాభిమానులు హాజరై ృవీ విజయవంతం చేయగలరని మనవి
పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది ఛ ాూాజ చైర్మన్

# జీసీసీ చైర్మన్ కిడారి వివాహానికి హాజరైన మంత్రి లోకేష్.





● భారీగా తరలివచ్చిన జనం.

పాడేరు/అల్లూరి జిల్లా మే13 సికె న్యూస్ ప్రతినిధి రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బుధవారం అల్లూరి జిల్లా పాడేరులో పర్యటించారు. లోకేష్ అమరావతి నుంచి నేరుగా హెలికాప్టర్లో పాడేరు మండలం లగిస పల్లి పేడ్ వద్ద దిగారు.మంత్రి లోకేష్ కు గిరిజన మంత్రి గుమ్మడి సంధ్యారాణి కలెక్టర్ నిషాంతి ఎస్పీ బర్గర్ స్వాగతం పలికారు. జిల్లాలోని టిడిపి నాయకులు శ్రేణులు కలిశారు.మంత్రి లోకేష్ నేరుగా జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ వివాహ మహోత్సవానికి హాజరయ్యారు.పెళ్లి పీటల పై ఉన్న వధూవరులను ఆయన ఆశీర్వ దించారు.అనంతరం జరిగిన బహిరంగ సభలో పాల్గొన్నారు. మంత్రి లోకేష్ పర్యటనకు 67 ఆర్టీసీ బస్సుల్లో జన సమీకరణ చేశారు.వచ్చిన జనంతో లగిసపల్లి ప్రాంతం సందోహంగా మారింది.లోకేష్ గిరిజనులతో ముచ్చటించారు పలువురు గిరిజన మహిళలతో సెల్ఫీలు దిగారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.రోడ్లు పాఠశాల భవనాలు పెద్ద ఎత్తున చేపడుతున్నామని తెలిపారు. విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా కృషి చేస్తున్నామని తెలిపారు. గిరిజన యువత ఉపాధి అవకాశాలపై దృష్టి సారించాలని ఆయ న పిలుపునిచ్చారు. సమావేశ అనంతరం మంత్రి లోకేష్ హెలికాప్టర్లో తిరిగి రాజధానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఎమ్మెల్యేలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మధ్యవర్తినంటే కుదరదు

-మొదటిపేజీ తరువాయి

నుంచి సెయింట్‌లూయిస్‌కు బ్రిటిష్ ఎయిర్‌వేస్‌లో వెళ్లేందుకు ఎయిర్ ట్రావెల్ ఎంటర్‌ప్రైజెస్ ద్వారా టిక్కెట్‌ను కొనుగోలు చేశారు. ఎయిర్‌పోర్టుకు సకాలంలో చేరుకున్నప్పటికీ బ్రిటిష్ ఎయిర్‌వేస్ చెక్ ఇన్ కౌంటర్ వద్ద బోర్డింగ్‌కు నిరాకరించారు. అందుకు వారు ఎలాంటి కారణాలు చెప్పలేదు. తర్వాత కరోనా కారణంగా ప్రయాణం సాధ్యపడలేదు. దీంతో మళ్లీ 2022లో కొత్తగా టిక్కెట్లను కొనుగోలు చేయాల్సి వచ్చింది. గత టికెట్ రీఫండ్, రీవాలిడేషన్?కు సంబంధించిన వివరాలు అడిగితే సదరు ఎయిర్‌ట్రావెల్ సంస్థ నుంచి సరైన సమాధానం రాలేదు. దీంతో అంబికాదేవి 2025లో కన్స్యూమర్ కమిషన్‌ను ఆశ్రయించారు. రాతపూర్వక వివరణ అందించిన ఎయిర్‌ట్రావెల్ సంస్థ తాము కేవలం మధ్యవర్తులం మాత్రమేనని, ఎయిర్‌లైన్స్ తీసుకునే నిర్ణయాలపై తమకు నియంత్రణ లేదని వాదించింది. కేసు పూర్వాపరాలు పరిశీలించిన వినియోగదారుల కమిషన్ ఎయిర్ ట్రావెల్ సంస్థ టికెట్ బుక్ చేయడంలో భాగస్వామి అయినందువల్ల, రీఫండ్ పాలసీ, వాలిడిటీ, ప్యాసింజర్ హక్కుల గురించి సకాలంలో సమాచారం అందించాల్సిన బాధ్యత ఉందని పేర్కొంది. సమాచారం ఇవ్వకపోవడం, రీఫండ్ విషయంలో నిర్లక్ష్యం చేయడం సేవాలోపమని స్పష్టం చేస్తూ ప్రస్తుత తీర్పు వెలువరించింది. వినియోగదారుడికి రూ.రూ.1,02,616 రీఫండ్ చేయడంతోపాటు రూ.25 వేల పరిహారం, రూ.10 వేల కేసు ఖర్చులను చెల్లించాలని తీర్పు వెలువరించింది.

**గిఫ్ట్ డెలివరీలో జాప్యం - జరిమానా విధించిన కమిషన్**

మరో ఘటనలో వివాహ వార్షికోత్సవం కోసం ఆర్డర్ చేసిన



గిఫ్టును సకాలంలో డెలివరీ చేయకుండా కస్టమర్?ను ఇబ్బంది పెట్టిన కమల్ వాచ్ అండ్ గిఫ్ట్స్ దుకాణానికి హైదరాబాద్ జిల్లా వినియోగదారుల కమిషన్-3 జరిమానా విధించింది. రూ.2 వేలు రీఫండ్ చేయడంతో పాటు మానసిక వేదన, అసౌకర్యానికి గాను రూ.5 వేల పరిహారం, రూ.2 వేల లిటిగేషన్ ఖర్చులు చెల్లించాలని గిఫ్ట్స్? దుకాణ యజమానిని ఆదేశించింది. చాంద్రాయణగుట్ట పూల్‌బాగ్‌కు చెందిన మహ్మద్ ఉస్మాన్ 2024 డిసెంబర్ 24వ తేదీన తన 10వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా భార్యకు సర్‌ప్రైజ్ గిఫ్ట్? ఇద్దామని అబిడ్స్‌లోని కమల్ వాచ్ అండ్ గిఫ్ట్స్ షాప్‌నకు వెళ్లి 'బిగ్ హాఫ్ మూన్ ఫొటోఫ్రేమ్ (పర్సనలైజ్డ్ క్రిస్టల్ గిఫ్ట్)'ను కొనుగోలు చేశారు. ఈ గిఫ్టు కోసం రూ.2 వేలు చెల్లించగా మరుసటిరోజు ఉదయం డెలివరీ చేస్తామని షాపు సిబ్బంది హామీ ఇచ్చారు. 25వ తేదీన ఉదయం గిఫ్ట్ సిద్ధం కాలేదు. ఆ రోజు మూడుసార్లు దుకాణానికి వెళ్లినా ఎలాంటి లాభం లేకపోయింది. చివరికి ఖాళీ చేతులతో నిరాశగా వెనుదిరగాల్సి వచ్చింది. 26న గిఫ్ట్ సిద్ధమైందని చెప్పినప్పటికీ ఫిర్యాది తిరస్కరించారు. ప్రతివాద షాపు నిర్వాకంతో వేడుక మొత్తం నీరుగారిపోయిందని పరిహారం ఇప్పించాలని కోరుతూ కమిషన్‌ను ఆశ్రయించారు. విచారించిన కమిషన్ షాపు వైపు నుంచి సేవా లోపం స్పష్టంగా ఉందని పేర్కొంటూ తీర్పు వెలువరించింది.

# బినామీలపై ఐటీ నజర్

-మొదటిపేజీ తరువాయి

95 చొప్పున రిజర్వేషన్ కింద 786 దుకాణాలు కేటాయించారు. మరో 1,834 దుకాణాలు జనరల్ కేటగిరీకి కేటాయించారు. ఈ లైసెన్సుల వెనుక వేల కోట్ల రూపాయల లావాదేవీలు జరిగాయి. 2025-2027కి 2వేల 620 మద్యం షాపులకు దరఖాస్తులు ఆహ్వానించగా 95 వేల 600 దరఖాస్తులు వచ్చాయి. ఒక్కో దుకాణానికి 3 లక్షల నాన్-రిఫండబుల్ రుసుము కింద ప్రభుత్వానికి ఏకంగా 2వేల 869 కోట్ల మేర ఆదాయం సమకూరింది. అదే విధంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో మద్యం అమ్మకాల ద్వారా మొత్తం ఎక్సైజ్ ఆదాయం రికార్డు స్థాయిలో 40వేల209 కోట్లు వచ్చినట్లు అబ్కారీ శాఖ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

**ఈ నెల 6న ఐటీశాఖ తాత్కాలికంగా జప్తు**

రాష్ట్రంలోని 2వేల 620 మద్యం దుకాణాలను జనాభా ఆధారంగా ఆరు స్లాబుల కింద కేటాయించారు. రూ.50 లక్షల నుంచి రూ.కోటి 10 లక్షల వరకు లైసెన్స్ దారులు వ్యయం చేయాల్సి ఉంటుంది. అయితే లైసెన్సు దారులకు ఆ స్థాయిలో ఆర్థిక సామర్థ్యం నిజంగా ఉందా? అనే ప్రశ్న ఆదాయపు పన్ను శాఖ అధికారుల్లో అనుమానాలకు తావిస్తోంది. హైదరాబాద్ చందానగర్ గంగారంలోని భవానీ వైన్స్ పేరిట నడుస్తున్న మద్యం దుకాణాన్ని, దానికి అనుబంధంగా ఉన్న బ్యాంకు ఖాతాను ఈ నెల 6న ఐటీశాఖ తాత్కాలికంగా జప్తు చేసింది.

ఈ దుకాణంలో నెలకు 4 కోట్ల టర్నోవర్ జరిగినట్లు అధికారులు గుర్తించారు. తెలంగాణ రిటైల్ మద్యం విధానం ప్రకారం షెడ్యూల్డ్ కులాల పారిశ్రామికవేత్తలకు ప్రత్యేకంగా కేటాయించిన లైసెన్సు కింద చింతకింది సురేష్ అనే వ్యక్తి



దుకాణానికి లైసెన్సు పొందారు. లైసెన్సు ఆయన పేరు మీద ఉన్నప్పటికీ పెట్టుబడి వేరొకరిది. నిర్వహణ మరొకరిది. ఇది బినామీ లావాదేవీల నిషేధచట్టం కింద స్పష్టమైన నేరమని అధికారులు భావిస్తున్నారు.


**వివరాలను పరిశీలిస్తున్న అధికారులు**

హైదరాబాద్‌లో బినామీ కేసు వెలుగులోకి రావడంతో రాష్ట్రంలోని అన్ని లైసెన్సుదారులపై ఆదాయపు పన్ను శాఖ దృష్టి కేంద్రీకరించింది. ప్రస్తుతం 2,620 మంది లైసెన్సుదారుల బ్యాంకు లావాదేవీలు, ఆస్తి వివరాలను అధికారులు పరిశీలిస్తున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ కోటా కింద లైసెన్సు పొందిన వారిపై ప్రత్యేక దృష్టి సారించారు. లైసెన్సు పొందిన వారి ఆర్థిక వనరులు, వారి ఆదాయపు పన్ను ఫైలింగ్‌ను తనిఖీ చేస్తున్నారు. సంక్షేమ పథకాల ద్వారా లైసెన్సు పొందిన వ్యక్తికి మెట్రో స్లాబ్ కింద రూ.కోటీ 10 లక్షల వార్షిక లైసెన్సు ఫీజు చెల్లించే స్థోమత ఉందా అనేది పరిశీలనలో కీలకాంశంగా మారింది.

# తెలంగాణలో ఎన్డీయే కూటమి

-మొదటిపేజీ తరువాయి

వర్తమాన రాజకీయ విషయాలు చాలానే వచ్చేయని అంతా అనుకుంటున్నారు. వచ్చే ఎన్నికలలో తెలంగాణలో కూడా ఎన్డీఏ కూటమి ఏర్పాటు చేసి అధికారంలోకి రావాలన్నద్దే బీజేపీ పెద్దల లక్ష్యంగా కనిపిస్తోంది ఇక దానికి ముందు అంటే కొద్ది నెలల్లో జరగబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఎన్డీయే కూటమి పోటీ పడాలని చూస్తోంది అని అంటున్నారు. అంటే ఇది లిట్మస్ టెస్ట్ లాంటిది అన్న మాట. మూడు పార్టీలకు జనాదరణ ఎలా ఉంది అన్నది ఈ ఎన్నికల్లో తెలుస్తుంది అని భావిస్తున్నారు. ఆంధ్ర పార్టీలుగా ముద్రపడ్డ జనసేన టిడిపిలను జిహెచ్ఎంసి ఎన్నికల్లో జనాలు కనుక ఆదరిస్తే ఖచ్చితంగా 2028 నాటికి అసెంబ్లీ ఎన్నికల్లో ఈ కూటమి పోటీకి తయారుగా ఉంటుంది అని అంటున్నారు. ఇక చూస్తే ఇప్పటివరకు తెలంగాణ బిజెపి నేతలకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చిన పార్టీ పెద్దలు ఇప్పుడు స్వయంగా తామే అన్నీ పర్యవేక్షించాలని నిర్ణయించినట్టుగా తెలుస్తోంది. ఎందుకంటే తెలంగాణ బిజెపి నేతలు పూర్తిస్థాయిలో పార్టీని బలోపేతం చేయలేకపోతున్నారు అన్న నిర్ణయానికి కేంద్ర పెద్దలు వచ్చినట్టుగా చెబుతున్నారుతెలంగాణాలో ఎవరితోనూ పొత్తులు వద్దు తామే సొంతంగా అధికారులను బిజెపిని తెస్తామని చెప్పిన కాషాయం నేతలు తలోదిక్కుగా విడిపోయి వర్గ పోరుని పెంచి పోషిస్తున్నారు. పార్టీని బలోపేతం చేసే చర్యలకు దిగటం లేదు. ఈ పరిణామాల నేపథ్యంలో ఎన్నాళు గడిచిన బిజెపి ప్రతిపక్షంలోనే వెనక సీట్ లోనే ఉంటుంది అని కేంద్ర పెద్దలు భావిస్తున్నారు. దాంతో గేర్ మార్చి స్పీడ్ పెంచాలని స్వయంగా నరేంద్ర మోడీ నిర్ణయించినట్టుగా తెలుస్తోంది. ఈ క్రమంలోనే తెలుగుదేశం పార్టీని జనసేనను



కలుపుకుంటే తెలంగాణ అంతటా క్షేత్రస్థాయిలో బిజెపికి అవసరమైన బలం సమకూరుతుందని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ని బీఆర్ఎస్ ని గట్టిగా ఢీ కొట్టి తాము అధికారంలో వచ్చేందుకు వీలు అవుతుందని బీజేపీ పెద్దలు నమ్మకంగా ఉన్నారని తెలుస్తోంది. ఈ క్రమంలో బీజేపీ పెద్దలు టీడీపీతో పొత్తుల విషయంలో తెలంగాణ బిజెపి నేతల సూచనలు కాని వాళ్ళ అభ్యంతరాలను కానీ పట్టించుకునే అవకాశాలు ఏమాత్రం కనిపించట్లేదు. చంద్రబాబుతో పొత్తు వద్దు అని తెలంగాణ బిజెపి నేతలు గతంలో చెప్పి ఉన్నా కానీ ఇప్పుడు ఆ పరిస్థితి అయితే లేదు. కేంద్ర బీజేపీ నేతలు చంద్రబాబుతోనూ పవన్ తోనూ పొత్తుకు కుదిరించే పనిలో ఉన్నారని అంటున్నారు. దాంతో తెలంగాణలోనూ ఎన్డీఏ కూటమి రాబోయే ఎన్నికలకు సంసిద్ధమైన సూచనలు స్పష్టంగా కనిపిస్తుంది దీంతో తెలంగాణ రాజకీయంలో పెను మార్పులు సంభవిస్తాయని అంతా అంటున్నారు.

## విచారణకు హాజరయ్యేందుకు మరో తేదీ ఇవ్వండి

-మొదటిపేజీ తరువాయి

మెయిల్ పంపారు.

**పోలీసుల విచారణకు సహకరిస్తా**




మరోరోజు పోలీసుల ఎదుట విచారణకు హాజరవుతానని బండి భగీరథ్ పేర్కొన్నారు. పోలీసుల విచారణకు పూర్తిగా సహకరిస్తామని మెయిల్?లో పేర్కొన్నారు. తన వద్ద ఉన్న అన్ని ఆధారాలను పోలీసులకు ఇస్తామని భగీరథ్ తెలిపారు. విచారణకు హాజరయ్యేందుకు మరో తేదీ ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం వ్యక్తిగత కారణాలతో విచారణకు రాలేకపోతున్నట్లుగా మెయిల్‌లో పేర్కొన్నారు. కేసుకు సంబంధించిన ఆధారాల సేకరణకు రెండు రోజులు గడువు ఇవ్వాలని కోరారు.

**బాధితురాలి వాంగ్మూలం తర్వాత సెక్షన్‌లు మార్పు**

బాధితురాలి తల్లి ఇచ్చిన కంప్లైంట్ ఆధారంగా బీఎన్ఎస్‌లోని సెక్షన్ 74, 75, పోక్సో చట్టంలోని సెక్షన్ 11 రెడ్‌విత్ 12 కింద గత శుక్రవారం కేసు నమోదు చేశారు. తదనంతర పరిణామాల నేపథ్యంలో బాధితురాలి వాంగ్మూలం ఆధారంగా పోక్సో చట్టంలోని కఠినమైన 5(1) రెడ్ విత్ 6 సెక్షన్‌ను కూడా చేర్చారు.

**రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల నిరసనలు**

ఫోక్సో కేసులో బండి భగీరథ్‌ను తక్షణమే అరెస్ట్ చేయాలని మహిళ సంఘాల ఐక్య వేదిక డిమాండ్ చేసింది. ఈ కేసును నీరుగార్చేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిట్ వేసిందని వారు ఆరోపించారు. హైదరాబాద్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం ముందు ఐక్య వేదిక నాయకులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా మహిళా సంఘ నాయకులు మాట్లాడుతూ ఈ కేసులో పోలీస్ యంత్రాంగం నిర్లక్ష్యంగా వహిస్తుందని ఆరోపించారు. సామాన్యుల విషయంలో గంటల వ్యవధిలోనే నిందితులను అరెస్ట్ చేస్తున్నారని, కేంద్ర మంత్రి కొడుకు కావడం వల్లే భగీరథ్?ను ఇప్పటివరకు అరెస్ట్ చేయలేదన్నారు. రాష్ట్రంలో ఆడపిల్లలకు భరోసా కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే సిట్?ను రద్దు చేసి బండి భగీరథ్?ను అరెస్ట్ చేసి రిమాండ్?కు తరలించాలని వారు డిమాండ్ చేశారు.

**డీజీపీని కలిసిన బీఆర్ఎస్ మహిళా నేతలు**

కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారునిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ మహిళా నేతలు డీజీపీ సీవీ ఆనంద్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. పోక్సో కేసు నిందితుడిని అరెస్ట్ చేయకుండా నిర్లక్ష్యం వహించడం తగదని అన్నారు. భగీరథ్ కేసు విషయంలో పేట్‌బషీరాబాద్ పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై డీజీపీకి ఫిర్యాదు చేశారు. డీజీపీ సీవీ ఆనంద్ తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. బండి సంజయ్ నైతిక బాధ్యత వహించి పదవి నుంచి తప్పుకోవాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు.

**వెంటనే లుక్‌అవుట్ జారీ చేయాలి**

కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు ఫోక్సో కేసుపై టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పందించారు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న సమయంలో బండి సంజయ్, ప్రధాని, ముఖ్యమంత్రితో కలిసి కార్యక్రమంలో పాల్గొనడం చట్టాలను అగౌరవ పరచడమేనని కవిత అన్నారు. మహిళలకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుందన్నారు. ప్రభుత్వం వెంటనే లుక్ ఔట్ నోటీసులను విడుదల చేయాలని కోరారు. బండి సంజయ్ కుమారుడిపై పోస్టర్లు ఎవరు వేస్తున్నారో అందరికి తెలుసునని అన్నారు. రాజకీయాలకు సంబంధం లేని వ్యక్తిని అలా పర్సనల్?గా టార్గెట్ చేయడం తనకు కరెక్ట్?గా అనిపించడం లేదన్నారు. ఈ పోరాటాలు ఏదో పాలమూరుకు ఏదైనా తీసుకొచ్చేలా ప్రధానిపై ఒత్తిడి తీసుకురావాలన్నారు.

**బండి భగీరథ్ కేసు విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు**

బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు చేశారని, కేసు దర్యాప్తునకు ప్రత్యేక మహిళా అధికారిని నియమించమని మంత్రి సీతక్క తెలిపారు. భగీరథ్ కేసు విషయంలో రాజీపడే ప్రసక్తేలేదని అన్నారు.

## వార్షికాదాయం రూ.10 లక్షలు దాటితే నో గ్యాస్ సబ్సిడీ!

-మొదటిపేజీ తరువాయి

కంపెనీలు షాక్ ఇచ్చేలా ఉన్నాయి. కొన్ని రోజులుగా పన్ను వర్తించే వార్షికాదాయం రూ. 10 లక్షలు దాటిందని, దీంతో మీరు ఎల్పీజి సబ్సిడీకి అర్హులు కాదంటూ ఇండేన్, హెచ్?పీసీఎల్? వంటి ఆయిల్ కంపెనీల పేరుతో గ్యాస్ వినియోగదారుల ఫోన్లకు ఎస్ఎంఎస్‌లు వస్తున్నాయి. ఆయిల్ కంపెనీలు ఫోన్‌లకు పంపిన మెసేజ్‌లపై ఏడు రోజులలోగా వివరణ ఇవ్వకపోతే గ్యాస్ సబ్సిడీని నిలిపివేస్తామని హెచ్చరిస్తున్నాయి. ఓ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ (ఓఎంసీ) నుంచి పలువురు గ్యాస్ వినియోగదారులకు గ్రీవెన్స్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలనీ, లేదంటే 1800233555 టోల్‌ఫ్రీ నంబరును సంప్రదించాలని మే 10 నుంచే మెసేజ్‌లు వస్తున్నాయి. కుటుంబంలో ఎవరికైనా పన్నువర్తించేలా వార్షికాదాయం రూ. పది లక్షల దాటితే గ్యాస్ సబ్సిడీకి అర్హులు కాదని అది చెబుతుంది. ఒకవేళ మీ కుటుంబ వార్షికాదాయం రూ.10 లక్షలు లేకపోతే మీరు ఇదే టోల్?ఫ్రీ నంబరును సంప్రదించవచ్చు. మీ సమస్యను చెప్పవచ్చు. అపుడు మీ గ్యాస్ సబ్సిడీకీ అర్హత కోల్పోరు.

**ఆదాయపు పన్ను చెల్లించేవారికి సబ్సిడీ నిలిపివేత**

పశ్చిమాసియాలోని యుద్ధం వల్ల ఇతర దేశాల నుంచి జరిగే గ్యాస్ సరఫరాపై ప్రభావం పడింది. దీనివల్ల కమర్షియల్ గ్యాస్? ధరను మే 1 నుంచి ఆయిల్? మార్కెటింగ్ కంపెనీలు రూ.993 పెంచాయి. ఇలా 2026లో మొత్తం మూడుసార్లు పెంచాయి. పెరుగుతున్న నష్టాలను తగ్గించడానికి గ్యాస్ గృహ వినియోగదారుల్లో మొదట్లో ఆదాయపు పన్ను చెల్లించేవారికి సబ్సిడీని నిలిపివేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కేంద్రప్రభుత్వం వినియోగదారులకు డొమెస్టిక్ గ్యాస్? సిలిండర్లపై రూ. 40 సబ్సిడీ అందిస్తోంది.

**నేరుగా సబ్సిడీని ఆపేసేలా చర్యలు**

సబ్సిడీ నిలిపివేయడానికి ఓఎంసీలు ఐటీ రికార్డులను ఆధారంగా చేసుకుంటున్నాయి. గతంలో కేంద్ర ప్రభుత్వం "గివ్ ఇట్ అప్" పేరుతో స్వచ్ఛందంగా వారే గ్యాస్ సబ్సిడీని వదులుకోవాలని కోరింది. దీనికి పలువురు సహకరించి సబ్సిడీని వదులుకున్నారు. అయితే ప్రస్తుతం ఆయిల్ కంపెనీలే నేరుగా సబ్సిడీని ఆపేసేలా చర్యలు తీసుకుంటున్నాయి.

**వీరి రేషన్‌కార్డులు తొలగింపు**

కేంద్ర ప్రభుత్వం కొంతకాలం క్రితమే ఆదాయపు పన్ను చెల్లిస్తూ రేషన్? పొందుతున్న వారిపై ప్రత్యేక దృష్టి సారించింది. ఆదాయపు పన్ను చెల్లించే సమాచారాన్ని రేషన్?కార్డుదారుల ఆధార్ సంఖ్య, ఈకేవైసీ వివరాలతో విశ్లేషిస్తోంది. దీనితోపాటు ఆదాయపు పన్ను చెల్లించేవారి రేషన్?కార్డులను తొలగించే ప్రక్రియను మొదలుపెట్టింది. ప్రస్తుతం డొమెస్టిక్ గ్యాస్?లో సబ్సిడీని తీసే ప్రక్రియను ప్రారంభించింది.

**గ్యాస్ అందుబాటులో లేక ఇబ్బందులు**

కమర్షియల్ గ్యాస్ కొనుగోలు చేసే స్థోమత లేక చిరు వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. వ్యాపారాన్ని మూసివేసుకోవడమే మార్గంగా భావిస్తున్నారు. కొందరు ఇప్పటికే దుకాణాలు మూసేశారు. గ్యాస్?ను అధిక ధరలకు కొనుగోలు చేయలేక ప్రైవేటు హాస్టల్స్ యజమానులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పీజీ హాస్టల్స్?లో కట్టెల పొయ్యిపైనే వంటలు చేయాలని యజమానులు భావిస్తున్నారు.

**టిఫిన్‌లపై అధిక వసూలు**

గ్యాస్ కొరత కారణంగా దోశ, ఇడ్లీ, వడలపై అదనంగా రూ. 5 నుంచి రూ.10 వరకు ఎక్కువ నగదును వసూలు చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితికి ఒక్క టిఫిన్?కే రూ.45 నుంచి 50 ఖర్చు అవుతున్నాయి. టిఫిన్‌ల ధరలకు సామాన్య ప్రజలు బతకడం చాలా కష్టంగా ఉంది. కొన్ని కాలేజీలు, యూనివర్సిటీల్లో మెస్ ఛార్జీలు పెంచడం వల్ల నగదు ఇబ్బందిగా ఉంది విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. ఇలాగే కొనసాగితే చదువులు ఇక ముందుకు కొనసాగలేవంటూ వాపోతున్నారు.

# మే 18న పెద్ది ట్రైలర్



తెలుగు సినీ పరిశ్రమలో ఇప్పుడు అందరి నోటా ఒకే పేరు –"పెద్ది". మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ హీరోగా, "ఉప్పెన" ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కిన పాన్ ఇండియా స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాపై అభిమానుల అంచనాలు అక్షరాలా ఆకాశాన్నంటుతున్నాయి. తాజాగా మేకర్స్ అత్యంత ముఖ్యమైన అప్‌డేట్ ఇచ్చారు –పెద్ది ట్రైలర్‌ను మే 18న అధికారికంగా విడుదల చేస్తున్నట్టు. ప్రకటన వెలువడిన వెంటనే సోషల్ మీడియాలో ట్రెండింగ్ మొదలైంది, అభిమానులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. "పెద్ది" సినిమా రామ్‌చరణ్ తన కెరీర్‌లో తీసుకున్న అత్యంత సాహసోపేత నిర్ణయం. గ్రామీణ నేపథ్యంలో రెజ్లింగ్ స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న చిత్రంలో చరణ్ రూపాంతరం చూసిన అభిమానులు నోళ్ళు వెళ్ళబెట్టారు. ఒక మెగా హీరో ఇంత రూటెడ్ పాత్రలో నటించడం అరుదైన విషయం. అందుకే ప్రతి ప్రమోషనల్ అప్‌డేట్‌కూ ఎనలేని స్పందన వస్తోంది. ట్రైలర్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో రామ్‌చరణ్ రైల్వే ట్రాక్స్ వెంట నడుస్తున్న విన్టేజ్ రూరల్ అవతార్‌లో కనిపించాడు. అది మరింత ఉత్కంఠ కలిగించింది. హిందీ మార్కెట్‌ను క్యాప్చర్ చేయడానికి –పెద్ది ట్రైలర్ లాంచ్ ఈవెంట్ భోపాల్‌లో నిర్వహిస్తున్నారు. ఏఆర్ రెహమాన్ లైవ్ పర్ఫార్మెన్స్ ఏర్పాటు చేశారు. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్న పెద్ది, జూన్ 3న ఓవర్సీస్ ప్రీమియర్‌తో ప్రారంభమవుతుంది.




## బన్నీతో.. పూజా హెగ్డే?

టాలీవుడ్ కింగ్ అల్లు అర్జున్ ఒకే సమయంలో రెండు భారీ ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నాడు. ఒకవైపు అట్లీ దర్శకత్వంలో "రాక" షూటింగ్ ముమ్మరంగా సాగుతుంటే, మరోవైపు కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్‌తో కలిసి చేయనున్న చిత్రం ఏఏ23 అభిమానుల్లో అంచనాలు రేపుతోంది. తాజాగా ఆ చిత్రం విషయంలో కీలకమైన అప్‌డేట్ వెలువడింది. పూజా హెగ్డే చిత్రంలో హీరోయిన్‌గా పరిశీలనలో ఉంది. బన్నీతో పూజా ఇంతకుముందు "దువ్వాడ జగన్నాధం", "అల వైకుంఠపురంలో" సినిమాల్లో చేసింది. ఆ రెండు చిత్రాల్లోనూ వారి కెమిస్ట్రీ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. అందుకే మూడోసారి మళ్లీ ఆ కాంబినేషన్ అనే వార్త అభిమానుల్లో హర్షాతిరేకాలు రేపుతోంది. సోషల్ మీడియాలో "అల వైకుంఠపురంలో–2 వచ్చేస్తోందా" అంటూ సరదా కామెంట్లు వెల్లువెత్తుతున్నాయి. "మాస్టర్", "విక్రమ్", "లియో" వంటి బ్లాక్‌బస్టర్లు అందించిన లోకేష్‌ది డైరెక్షన్‌లో ప్రత్యేకమైన శైలి. అతని సినిమాల్లో యాక్షన్, ఎమోషన్, నేరేటివ్ స్ట్రక్చర్ భిన్నంగా ఉంటాయి. అల్లు అర్జున్‌లాంటి స్టార్‌తో కలిసి పని చేయడం ఒక అసాధారణమైన కలయికగా పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ప్రస్తుతం ఈ చిత్రానికి ప్రీ–ప్రొడక్షన్ పని జరుగుతోంది. "రాక" పూర్తయిన తర్వాత ఈ చిత్రం ఫ్లోర్స్‌కు వెళ్తుందని అంచనా. ఇక పూజా హెగ్డే ప్రాజెక్టుకు ఓకే చేస్తే.. అల్లు అర్జున్‌తో ఆమె హ్యాట్రిక్ పూర్తవుతుంది. గతంలో ఇచ్చిన హిట్లు, ఇప్పుడు హైప్ అందుకుంటున్న లోకేష్–అల్లు అర్జున్ కాంబో –ఈ మూడింటి సమ్మేళనం మెగా ప్రాజెక్ట్ సిద్ధమవుతున్నట్టే.

## ఓటీటీకి అవతార్-3

హాలీవుడ్ దిగ్గజ దర్శకుడు జేమ్స్‌కామెరోన్ అవతార్ ఫ్రాంచైజ్‌లో మూడో అధ్యాయం –"అవతార్: ఫైర్ అండ్ యాష్". ప్రేక్షకులను విజువల్ వండర్ వరల్డ్‌లో నిలబెట్టింది. థియేటర్లలో మిక్స్‌డ్ రిస్పాన్స్ వచ్చినప్పటికీ ప్రపంచవ్యాప్తంగా దాదాపు 150కోట్ల డాలర్లు వసూలు చేసిన బ్లాక్‌బస్టర్ ఇప్పుడు ఓటీటీ ప్రపంచంలోకి అడుగు పెట్టేందుకు సిద్ధమైంది. అవతార్: ఫైర్ అండ్ యాష్ డిస్నీ ప్లస్‌లో స్ట్రీమింగ్ కానుంది. 2009లో మొదటి అవతార్ విడుదలైనప్పుడు త్రీడీ సినిమా అనుభవానికి కొత్త నిర్వచనం ఇచ్చింది. 2022లో "అవతార్: ది వే ఆఫ్ వాటర్" పాండ మిక్ అనంతర కాలంలో అండర్‌వాటర్ విజు వల్స్‌తో మళ్లీ అదే మ్యాజిక్ రిపీట్ చేసింది. అయితే మూడో భాగ మైన "ఫైర్ అండ్ యాష్" విష యంలో రివ్యూల స్పందన మిశ్రమం గా వచ్చాయి. కొందరు కామెరోన్ విజువల్ మాజిక్ కొనసాగిందని చెప్తుండగా, మరికొందరు స్టోరీలైన్ బలహీనంగా ఉందని విమర్శిం చారు. అయినా 1.5 బిలియన్ డాలర్ల వసూళ్లు సినిమా స్కేల్, స్టార్ పవర్‌ని చాటుతున్నాయి. ఇప్పుడు ఓటీటీ రిలీజ్‌ద్వారా థియేటర్‌కు వెళ్ళని వారికి కూడా ఇంటినుండే ఈ విజువల్ స్పెక్టాకిల్ అనుభవిం చే అవకాశం వస్తోంది. డిస్నీ ప్లస్ సబ్‌స్క్రైబర్లకు ఇది ఒక బోనస్. తెలుగులో డబ్బింగ్ వెర్షన్ కూడా స్ట్రీమింగ్ అవుతుందని ఆశిస్తున్న అభిమానులకు ఇది మంచి వార్త. జేమ్స్ కామెరోన్ మ్యాజిక్‌ను పెద్ద స్క్రీన్ మిస్ చేసుకున్నవారికి ఇప్పుడు ఓటీటీ చాన్స్ వచ్చింది.





## "మంగ మంగ" సాంగ్ లాంచ్!

తెలుగు సినీ పరిశ్రమలో ఘట్టమనేని కుటుంబానిది ప్రత్యేక స్థానం. మహేశ్‌బాబు మేనల్లుడిగా.. దివంగత రమేశ్ బాబు పుత్రుడిగా, సూపర్‌స్టార్ కృష్ణ మనవడిగా ఇండస్ట్రీకి వస్తున్నాడు జయకృష్ణ ఘట్టమనేని. "శ్రీనివాస మంగాపురం" సినిమా ద్వారా తెలుగు తెరమీద అడుగుపెట్టబోతున్న యువనటుడిపై అంచనాలు భారీగా ఉన్నాయి. "శ్రీనివాస మంగాపురం" అజయ్ భూపతి దర్శకత్వంలో రూపొందు తోంది. జయకృష్ణ సరసన రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని హీరోయిన్. సంగీతం జీవీ ప్రకాష్ కుమార్. చిత్రాన్ని అశ్వినీ దత్ ప్రెజెంట్ చేస్తుంటే.. పి. కిరణ్ "చందమామ కథలు" బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. మే 15న థియేటర్లకు రానున్న చిత్రంనుంచి.. దర్శకుడు అనిల్ రావిపూడి తాజాగా "మంగ మంగ" పాట లాంచ్ చేశాడు. పాట విడుదల అభిమానుల్లో మంచి స్పందన తెచ్చింది. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం, లైవ్లీ ట్యూన్ –రిలీజ్‌కు ముందే సినిమాకు మంచి పేరు తెచ్చింది. రెండు కుటుంబాల యువతరం ఒకే సినిమాలో కనిపించడం –ట్రైలర్, టీజర్‌కు ప్రత్యేకత తీసుకొచ్చింది. మే 15న కొత్త జంటను తెరపై అభిమానులను ఎలా సంతృప్తిపరుస్తారో చూడాలి.


## పోస్టర్!




## 'హ్యాపీ జర్నీ' ఫస్ట్ లుక్ విడుదల!

టాలీవుడ్‌లో మహిళా ప్రధాన పాత్రలతో కూడిన ఎమోషనల్ డ్రామాల కొరతను తీరుస్తూ 'హ్యాపీ జర్నీ' చిత్రం తెరపైకి రానుంది. అన్నపూర్ణమ్మ, ఆమని, యాంకర్ ఝాన్సీ, పాయల్ రాధాకృష్ణ, జినిషా అలిశెట్టి, రూపా శ్రీనివాస్, సునయన అనే ఏడుగురు మహిళల ఎమోషనల్ ప్రయాణ మే ఈ చిత్రం ప్రధాన అంశం. ప్యారిస్, మోంట్‌పెల్లియర్ వంటి యూరోపియన్ లొకేషన్స్‌లో సాగే ఈ కథలో భావాలు మాత్రం పూర్తి తెలుగు నేటివిటీతో మనసు కు హత్తుకుంటాయని తెలుస్తోంది. గుత్తా ప్రొడక్షన్స్, కమలాకర్ ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్లపై బాలాజీ గుత్తా, కౌశిక్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రంతో అభిరామ్ నాయుడు దర్శకుడిగా పరిచయమవుతున్నారు. శేఖర్ చంద్ర సంగీతం అందిస్తున్న ఈ చిత్రం త్వరలోనే థియేటర్లకు రానుంది.





## సింగిల్ స్క్రీన్ థియేటర్లకు మనుగడ ప్రశ్నార్థకం

తెలుగు సినీ పరిశ్రమలో ఇప్పుడు తీవ్రమైన వివాదం రగులుతోంది. దశాబ్దాలుగా సామాన్యుడికి సినిమాను చేరువ చేస్తూ, టాలీవుడ్ ఎదుగుదలలో కీలక పాత్ర పోషించిన సింగిల్ స్క్రీన్ థియేటర్ల మనుగడ ఇప్పుడు తీవ్ర ప్రమాదంలో పడింది. రోజుల తరబడి థియేటర్ల నిర్వహణ భారంగా మారుతుండటంతో, తెలంగాణ ఎగ్జిబిటర్ల సంఘం ప్రెస్ మీట్ ఏర్పాటుచేసి నేరుగా టాలీవుడ్ స్టార్ హీరోలు, నిర్మాతలకు సంచలన విజ్ఞప్తి చేసింది. మల్టీప్లెక్స్‌లకు ఒక నిబంధన, సింగిల్ స్క్రీన్లకు మరొక నిబంధన అన్న వివక్ష ఇక చెల్లదని, పర్సంటేజ్ షేరింగ్ విధానం తమకూ వర్తింపజేయాలని ఎగ్జిబిటర్లు డిమాండ్ చేశారు. ప్రస్తుతం అమల్లో ఉన్న రెంటల్ విధానంలో నిర్మాతలకు ముందే నిర్ణీత మొత్తం చెల్లించాల్సి ఉంటుంది. కానీ సినిమా బాగాఆడినా, ఆడకపోయినా ఆ భారం ఎగ్జిబిటర్లకే పడుతోందన్నది వారి వాదన. మల్టీప్లెక్స్‌లకు టికెట్ రెవెన్యూ ఆధారంగా పర్సంటేజ్ ఇస్తున్నారు. అదే విధానం తమకూ వర్తించాలని సింగిల్ స్క్రీన్లు కోరుతున్నాయి. సింగిల్ స్క్రీన్ థియేటర్లు తెలుగు సినిమాకు వెన్నెముక వంటివి. పట్టణ ప్రాంతాల్లో మల్టీప్లెక్స్ కల్చర్ పెరిగినా, గ్రామీణ, చిన్న పట్టణ ప్రాంతాల్లో ఇప్పటికీ సింగిల్ స్క్రీన్లే ఆధారం. అవి మూతపడితే ప్రేక్షకులకు సినిమా చేరే మార్గం మూసుకుపోతుంది. నిర్మాతలు, హీరోలు ఈ అంశాన్ని తక్కువ అంచనా వేస్తున్నారని ఎగ్జిబిటర్ల వాదన. వారి డిమాండ్లపై నిర్మాతలు, పరిశ్రమ సంఘాలు స్పందించాల్సిన సమయం ఆసన్నమైంది. సమాధానం ఇవ్వకపోతే ఈ పోరాటం మరింత తీవ్రమయ్యే అవకాశముందని స్పష్టమైన సంకేతాలిస్తున్నారు.